ఆదివారం
10-11-2024
సంపుటి : 20
సంచిక : 45
పేజీలు : 12, వెల : 4 రూ.
thecrimenewsd@gmail.com

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

విలేకరులు
కావలెను
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
వివరాలకు...
D. SAINATH REDDY...
6305584064



## రతన్ టాటా లేని లోటు
# కనిపిస్తుంది

- వ్యాపారాలతోనే కాదు ప్రేమ, ఆప్యాయత, పర్యావరణ, దాతృతం చూపిన రతన్‌టాటా
- భారత పరిశ్రమలకు ఆయన ఎప్పుడూ ఆదర్శమే
- రతన్‌టాటాపై ప్రధాని మోదీ ఆర్టికల్

**న్యూఢిల్లీ:** టాటా సంస్థల అధినేత రతన్ టాటా మృతిచెంది నెల రోజులు కావస్తున్న ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. ఓ ఆర్టికల్ రాశారు. సమాజంలోని అన్ని రంగాలు రతన్ టాటా లేని లోటును ఫీలవుతున్నాయన్నారు. సీజనల్ వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రొఫెషనల్స్ ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణం, దాతృత్వం పట్ల శ్రద్ధ ఉన్నవాళ్లు కూడా రతన్ మృతితో విషాదంలో ఉన్నట్లు రాశారు. ఈ దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా రతన్ మరణం అందర్నీ కలిచివేసిందన్నారు. యువతకు రతన్ ప్రేరణగా నిలిచారన్నారు. భారతీయ సంప్రదాయాలను ఎందరికో పరిచయం చేశారని, సమగ్రతకు.. సేవకు ఆయన కట్టుబడి ఉన్నట్లు మోదీ తెలిపారు. రతన్ నాయకత్వంలో టాటా గ్రూపు కొత్త తీరాలకు వెళ్లిందన్నారు. విశ్వాసం, గౌరవం, నమ్మకాన్ని ఆ సంస్థ పొందిందన్నారు. సాధించిన ఘనతల పట్ల ఆయన వినయంగా ఉండేవారన్నారు. మరొకరి ఆశయాలకు మద్దతు ఇవ్వడం ఆయన ఉత్తమ లక్షణమన్నారు. భారత్‌లో స్టార్టప్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో

మిగతా 2లో..



## రేవంత్ తాటాకు చప్పళ్లకు
# ఎవరూ బెదరరు

- కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు
- ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు
- నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు

వివరాలు 2లో..

## ప్రధాని మోడీ అబద్ధాల
# ప్రచారం ఆపాలి

**అబద్ధాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటాం - మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్**

*మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నా రని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాన నంత వరకు నిజాలు చెబుతూనే ఉంటా మని అన్నారు. తెలంగాణ లో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరు స్తున్నామని.. రాష్ట్ర ప్రభు త్వం పై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతు న్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.*



ముంబై:విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని

మిగతా 2లో..

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు
# ఎందుకు ప్రేమ

- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఏటీఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**ముంబై:** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఏటీఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుందన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ.. రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు.

మిగతా 2లో..

## ఇక భవిష్యత్ అంతా
# పర్యాటకానిదే

- ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం
- విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం
- సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక
- టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
- ఏపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



వివరాలు 2లో..

# కుల గణనపై మీ వైఖరేంటి

**మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా - ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్**



కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

వివరాలు 2లో..

# పాలన అంటే ఆషామాషీ కాదు



- వాన్ని లోపలేద్దాం..వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు
- మళ్లీ వందశాతం అధికారంలోకి రావడం ఖాయం
- 11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు
- పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిఎం కెసిఆర్ మాటామంతీ

వివరాలు 2లో..

## నన్ను చంపినా పర్వాలేదు దళిత బంధు
# విడుదల చేయండి

- దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను
- అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్:నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళిత బంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం



## పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

- అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు
- కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

వివరాలు 2లో..



## మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ

అపహరణకు గురైన సెల్‌ఫోన్

2లో..



# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఏటీఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏటీఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఏటీఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఏటీఎంలుగా మారాయని మోదీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోదీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోదీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని,



అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోదీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోదీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహ అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

# ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

విజయవాడ/శ్రీశైలం : భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ' అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. పరిస్తితి దారుణంగా ఉండేదన్నారు.

## కుల గణనపై మీ వైఖరేంటి

**హైదరాబాద్:**కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అబిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్‌ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కోట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## నన్ను చంపినా పర్వాలేదు దళిత బంధు విడుదల చేయండి

వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్‌ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు**

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు..

రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

బెంగళూరు: పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ

హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కాగా ఈ సంఘటనపై వెంటనే శ్రీధర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి దగ్గరలో ఉండే సీసీ కెమెరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చోరీ విషయం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రికే రక్షణ లేకపోతే తమ పరిస్థితి ఏంటని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెల రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ జరగడంతో చర్చనీయాంశంగా మారింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్‌మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా.. పశ్చిమ బెంగాల్‌లో వారిని పట్టుకున్నారు.

# రతన్ టాటా లేని లోటు కనిపిస్తుంది

రతన్ టాటా మెంటర్‌గా వ్యవహరించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. స్టార్టప్‌లకు ఊతం ఇవ్వడం వల్ల.. ఆవిష్కరణలు, పారిశ్రామీకరణల్లో కొత్త సంస్కృతి ఏర్పడిందన్నారు. రతన్ చూపిన పాజిటివ్ సంకేతం .. రాబోయే దశాబ్దాల్లో ఇండియాను మరింత తీర్చిదిద్దుతుందని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. ప్రపంచస్థాయికి తగ్గట్లుగా బెంచ్‌మార్క్‌లను సెట్ చేయాలని భారతీయ వ్యాపారవేత్త లను రతన్ ప్రోత్సహించినట్లు ప్రధాని తన వ్యాసంలో వెల్లడించారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పించడంలో.. రతన్ విజన్.. భారత భవిష్యత్తు నాయకులకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందని ఆశించారు. బోర్డురూమ్‌లకో లేక మనుషులకు సాయం చేయడమే కాదు.. ఆయన గొప్ప జంతు ప్రేమికుడు అని కూడా తెలిపారు. రతన్ తన శునకానికి చెందిన ఫోటోను ఎప్పుడూ అప్‌డేట్ చేసేవారన్నారు. గొప్ప నాయకుడిని తన సక్సెస్‌ను బట్టి అంచనా వేయడం కాదు అని, ఆ వ్యక్తి నిస్సహాయులను ఆదుకున్న సామర్థ్యాన్ని బట్టి అంచనా వేస్తారన్నారు. అత్యంత క్లిష్ట సమయాల్లో రతన్ టాటా తనలోని దేశభక్తిని చాటారన్నారు. కోట్లాది మంది భారతీయుల ఆ దేశభక్తిని ప్రత్యక్షంగా తిలకించినట్లు చెప్పారు. ముంబై దాడుల తర్వాత తాజ్ హోటల్ రీఓపెన్ చేసిన తీరు దేశానికి మేలుకొలుపు వంటిదన్నారు. భారత్ ఐక్యంగా ఉన్నదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ప్రదర్శించినట్లు మోదీ తెలిపారు. రతన్ వ్యక్తిగతంగా తనకు ఎన్నో ఏళ్లుగా తెలుసు అని, గుజరాత్‌లో కలిసి పనిచేశామన్నారు. అక్కడ ఆయన ఎన్నో ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం స్పెయిన్ ప్రెసిడెంట్‌తో కలిసి వడోదరలో సీ-295 విమాన తయారీ కాంప్లెక్స్‌ను ఓపెన్ చేసినట్లు తెలిపారు. రతన్ టాటానే ఆ కాంప్లెక్స్ గురించి ప్లాన్ వేశారన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్ ఓపెనింగ్ సమయంలో రతన్ లేకపోవడం శోచనీయమన్నారు. రతన్ టాటా తనకు రెగ్యులర్‌గా లేఖలు రాసేవారన్నారు. ప్రభుత్వ పాలన అయినా లేక శుభాకాంక్షల సందేశాలైనా.. ఆయన క్రమంగా లేఖలు రాసేవారని ప్రధాని తెలిపారు. తమ సర్కారు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌కు రతన్ టాటా మంచి సపోర్టు ఇచ్చినట్లు తెలిపారు. దేశ ప్రగతిలో పరిశుభ్రత, స్వచ్ఛత, శానిటేషన్ చాలా కీలకమైనవని రతన్ నమ్మేవారన్నారు. హెల్త్‌కేర్ అంశంలోనూ ఆయన రాజీలేని పోరాటం చేశారన్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా అస్సాంలో అనేక ఆస్పత్రులను ఓపెన్ చేసినట్లు చెప్పారు. ఆరోగ్యం, క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తెవాలన్న ఆశయం రతన్‌లో ఉన్నట్లు తెలిపారు. భారత్‌ను ఉత్తమ ప్రదేశంగా తీర్చిదిద్దిన ఆయన పట్ల రాబోయే తరాలు కృతజ్ఞతతో ఉంటారన్నారు.

## రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు

మెదక్ : రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్ రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్.. కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్‌ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# పాలన అంటే ఆషామాషీ కాదు

గజ్వేల్ : ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్‌ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

# రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం - సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ - ఎమ్మెల్యే సి హెచ్. విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, కనగర్థి, కాపులపల్లి, కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం, తుర్కలమద్దికుంట, చందపల్లి, బొంపెల్లి, మేరపల్లి గ్రామాల్లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్లు ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, ఐకెపి ఏపిఎం సంపత్, విండో సిఈఓ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం మనిషి జీవనానికి తోడ్పడుతుంది

**యువ యూత్ అసోషియన్ సభ్యులు**



**ధర్మారం, నవంబర్ 9 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నాయకపు పల్లి గ్రామంలో యువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఏక్ పెడ్ మాకె నామ్ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా గ్రామంలోని రహదారులకు ఇరువైపులా యువకులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా యువ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి - రవి, యువ యూత్ అధ్యక్షులు సురేష్ , ఉపాధ్యక్షులు నరేష్, మనోజ్, యూత్ సభ్యులు జలంధర్, రాజ్ కుమార్, రామ్ చరణ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం 1969 నుండి ప్రతిఘటన పోరాట పంథా మార్గంలో పోరాడి అమరులైన అమరవీరులను స్మరిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎన్టీపీసీ ఆఫీసులో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో వర్గాలు లేని ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ, అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో కూల్చివేయాలనే లక్ష్యంతో అనేకమంది ఈ దేశంలో పని చేశారన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో యు రాములు, కె కుమార స్వామి, మొండన్న, పెండ్యాల నారాయణ, శ్రీధర్ రాజమల్లు, కొమరయ్య, కంది రాజారత్నం, మేకల రాజన్న, బుషిపాక దేవన్న, కోల నరసయ్య, కత్తెరమల్ల పోచన్న ఇలా అనేకమంది సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులైనారన్నారు. వారి ఆశయాలను సాధించడమే మన లక్ష్యం అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతనధర్మాల పేరుతో, మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. కార్పొరేట్ వ్యవస్థను, ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహిస్తూ విదేశీ పెట్టుబడులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దేశంలో ప్రజలు కూడు, గుడ్డ, నీడ లేక దున్నేవానికి భూమి లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. దోపిడీ లేని ఒక నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడమే అమరవీరుల ఆశయాలను కొనసాగించడం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు జిందం రాంప్రసాద్ తోకల రమేష్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం వేముల లక్ష్మణ్ కలువల రాయమల్లు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటంకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని,



సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు రేషన్ కార్డ్ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకొని వారిని వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు సరైన పథకాల రూపకల్పన కోసం సమాచార సేకరణకు మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలకు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ పూర్తయినందున నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ చేసిన సర్వేలో కనీసం 10 శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే వివరాలను ప్రతిరోజు ఎన్యుమరేటర్ల మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద అప్పగించాలని తెలిపారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని , ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్ , జిల్లా పరిషత్ సీఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం - సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్**

**- యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి నవంబర్ 09 ( ది క్రైమ్ న్యూస్ )** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, కనగర్థి, కాపులపల్లి, కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం, బొంపెల్లి, మేరపల్లి, తుర్కల మద్ధికుంట గ్రామాల్లో అలాగే పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో శనివారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, సందవేణ రాజేందర్, సత్యనారాయణ రెడ్డి, అరే సంతోష్, ఏదల్లి శంకర్, కూర మల్లారెడ్డి, ప్రమేష్, విజయ్, రాజయ్య, నెటట్ల కుమార్, వెంకటేష్, శ్రీనివాస్,ఐకెపి ఏపిఎం సంపత్, సింగల్ విండో సిఈఓ తిరుపతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# గత్తర రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, వైకాపా!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెంట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పుటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇంలాటి హెచ్చరికలే చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పారల్మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళ్లు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడం అనే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి పేరుతో ప్రజావంచన

## పేదరిక నిర్మూలన పేరుతో ఆత్మవంచన - పదేళ్లలో తీవ్రంగా ఆర్థిక అసమానతలు

న్యూఢిల్లీ: వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. పడికట్టు పదాలు బాగా అలవాటు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో నయవంచన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని, కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతు న్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చువుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ



రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకో వచ్చు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలి స్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నా మంటేనే.. ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి.

అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. ఇల్లు కొనుక్కోగలిగే పరిస్థితులు లేకుండా చేశారు. స్టీల్, సిమెంట ఇతర ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు వీటిపై 18శాతం జిఎస్టీ వాయింపు ఉండను ఉంది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్చందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పదిపదిహేను లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

# ఏడాదిగా మంత్రివర్గ విస్తరణకు దక్కని అనుమతి

## అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ అధిష్టానం బిజీ - మరో నెల వరకు ఆగాల్సిందేమో

**హైదరాబాద్:** ఏ పని సంకల్పించినా కాంగ్రెస్ ఢిల్లీ యాత్రలు చేయాల్సిందే..అక్కడి నుంచే అనుమతులు పొందాల్సిందే. కొత్తగా చేయడానికి కాంగ్రెస్ ప్రబుత్వాలకు స్వేచ్ఛ అనేది ఉండదు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. పలుమార్లు ఢిల్లీ దర్శన్ చేసుకున్నారు. ఒక్క పిసిసి చీఫ్‌ను మా÷-తరం నియమించుకోగలిగారు. అయితే ఇంత వరకూ ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయలేదు. ఇవాళ..రేపు అని వాయిదాలు పడుతూనే ఉంది. ఇప్పటికి పది సార్లకుపైగా కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఇక విస్తరించడమే మిగిలి ఉందని ప్రచారం జరిగింది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల దీపావళి తర్వాత కేబినెట్‌ను విస్తరిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు దీపావళి కూడా ముగిసింది. ఆశావహులం తా తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. మంత్రివర్గంలో ఎవరెవర్ని తీసుకోవాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు సమర్పించారు. అయితే ఆశావహులు చాలా ఎక్కవగా ఉండటంతో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడిన ప్పుడు పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు ఖాళీలను భర్తీ చేయాలని అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్నన్ని సీట్లు సంపాదించుకోలేకపోయారు. గతం కన్నా ఎక్కువ సీట్లే సాధించుకున్నా ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రాధాన్యతను పెంచవద్దని ఆయన చెప్పిన వారికి కాకుండా ఇతరులకు మంత్రి పదవులు ఇవ్వాలని పలువురు సీనియర్ నేతలు హైకమాండ్ కు ఫిర్యాదు చేశారని అందుకే గ్రీన్ సిగ్నల్ రాలేదని చెబుతున్నారు. ప్రస్తుతం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. ఆరు ఖాళీలు



ఉండటం వల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రభావం పడుతోంది. హోంశాఖ, విద్యాశాఖ వంటి వాటికి మంత్రులు లేకపోవడంతో వస్తున్న సమస్యలను అధిగమించడానికైనా త్వరగా పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్ కోరుతున్నారు. అయితే వివిద రకాల సమీకరణాలు కలసి రాకపోవడం వల్ల హైకమాండ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీపావళి తర్వాత హైకమాండ్‌ను ఒప్పించాలని అనుకుంటున్న రేవంత్.. ఈ మేరకు పండగ అయిపోయిన తర్వాత విస్తరణ ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రేవంత్ ఎవరెవరికి పదవులు ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారు. హైకమాండ్ సమీకరణాల్ని చూసుకుని ఓకే చేయడమే మిగిలింది. తెలంగాణ పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. హైకమాండ్ కూడా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో బిజీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో అనుమతి ఇవ్వకపోవచ్చని ఎన్నికలు అయిపోయే వరకూ ఉండాలని సూచించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే .. పాలనకు ఏడాది దాటిపోయిన తర్వాత మాత్రమే అవకాశం లభిస్తుంది. రేవంత్ కు పలుకుబడి తగ్గిపోయిందని అందుకే మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వడం లేదని విపక్ష నేతలు చేస్తున్న ప్రచారానికి మరింత బలం సమకూరినట్లవుతుంది. అయితే కాంగ్రెస్ ఏ నిర్ణయం తొందరగా తీసుకోదు. తెలంగాణలో కూడా అదే జరుగుతోంది.

# కేదార్‌నాథ్‌లో పేరుకుపోతున్న చెత్త

## ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ విధ్వంసం

**న్యూఢిల్లీ:** ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు మానవాళి మనుగడపై ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. మనిషి తన స్వార్థం, సౌలభ్యం కోసం ప్రకృతి వనరులను యదేచ్ఛగా విధ్వంసం చేస్తున్నాడు. కన్నెర్ర చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలతో విరుచుకుపడుతూనే ఉంది. అత్యంత సున్నితమైన పర్వత శ్రేణులుగా పేరొందిన హిమాలయాల్లో మళ్లీ అవే తప్పులు జరుగుతున్నాయి. చార్‌ధామ్ పేరుతో ప్రసిద్ధిగాంచిన 4 పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్‌లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతోంది. 2013లో ప్రకృతి సృష్టించిన విళయం కేదార్‌నాథ్ ఆలయం మినహా ఆ మార్గంలో గ్రామాలకు గ్రామాలనే తుడిచిపెట్టేసింది. అంత భారీ విపత్తులోనూ ఆలయం మాత్రం చెక్కుచెదరలేదు. మనిషి చేస్తున్న దుశ్చర్యలకు ప్రకృతి పంపిన హెచ్చరికగా ఆ ఘటన గురించి అప్పట్లో చెప్పుకున్నారు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నారా అంటే అలాంటిదేమీ లేదని స్పష్టమవుతోంది. భక్తులు, యాత్రికుల తాకిడి కారణంగా పోగవుతున్న చెత్తను శుద్ధి చేయకుండా అక్కడ సహజసిద్ధంగా ఏర్పడ్డ గుంతల్లో నింపేస్తున్నారని వెల్లడైంది. సున్నితమైన ఈ ప్రాంతంలో గుంతలను చెత్తతో నింపేయడం పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళన పెంచుతోంది.నోయిడాకు చెందిన ఓ పర్యావరణవేత్త రాబట్టిన సమాచారం ప్రకారం గత రెండేళ్ల మధ్యకాలంలో కేదార్‌నాథ్ ఆలయ సమీపంలో చెత్త పేరుకు పోయింది. వ్యర్థాలను నింపేశారు. టన్నులకొద్దీ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ వ్యర్థాలను శుద్ధి చేసే వ్యవస్థ ఏదీ కేదార్‌నాథ్‌లో లేదని స్పష్టమైంది. వీటిని రీసైకిల్ చేస్తున్నామని కేదార్‌నాథ్ నగర్ పంచాయితీ అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ దాఖలాలు అక్కడ కనిపించడం లేదు. అక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యం చెత్తను గుంతల్లో పడేసి నింపేస్తున్నారని అర్థమవుతోంది.కేదార్‌నాథ్ ఆలయం సముద్ర మట్టానికి 12,000 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ హిమానీనదాలు ఉన్నాయి. పైగా హిమాలయాలు

భూమ్మీద అతి తక్కువ వయస్సు కల్గిన పర్వత శ్రేణులు. ఇక్కడి భౌగోళిక పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. అందుకే ఈ ప్రాంతాన్ని పర్యావరణ సున్నిత జోన్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటి ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేదార్‌నాథ్ వెళ్లే యాత్రికులు, భక్తులు, అధికార యంత్రాంగంలో ఏమాత్రం స్పృహ లేకుండా పోతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2013 తరహా ప్రకృతి విపత్తులు పునరావృతమయ్యే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేదార్‌నాథ్ సహా హిమాలయాల్లో ఉన్న బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి సహా అనేక ఇతర పుణ్యక్షేత్రాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గోవును సంరక్షించుకుంటేనే దేశం సుభిక్షం

## విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** గోవును సంరక్షించుకుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, గోవులను పాలించే గోప బాలులుగా అవతారమెత్తి మొదటిసారిగా గోవులను పాలించడానికి బయలుదేరిన పరమ పవిత్రమైన రోజునే గోపాష్టమి పండగ జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం తెలుపారు. గోప అష్టమిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో గోపూజ చేపట్టారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, గోపాష్టమి రోజున బృందావనములోని గోవులని అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలను నిర్వహించి నైవేద్యంతో సమాజమంతా ఆరాధించినట్టు పురాణాలు తెలియజేస్తున్నా యన్నారు. సాక్షాత్తు ఆ ముక్కంటి పరమేశ్వరునితో అనుబంధం కలిగిన గోపాష్టమినాడు గోమాతను పూజించుకోవడం మనందరి ఆధ్యాత్మిక వాతావరణానికి ప్రతీకయని, ఇలాంటి సంస్కృతితో హిందూసమాజం అదృష్టం చేసుకుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 1980 ఏడాదిలో గోపాష్టమి రోజున కరపత్రి మహారాజ్ స్వామీజీ గోవులని గోసంతతిని కాపాడాలని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రెండుసార్లు ఆమరణ నిరాహారదీక్ష చేశారని గుర్తు చేశారు. గోవులను వధించవద్దని, గోదారిత వ్యవసాయాన్ని నిర్వహించాలని ప్రతి రైతుకుటుంబం గోవు ద్వారా తన యొక్క ఆర్థిక స్వలాభాన్ని పొందవచ్చని అలాంటి గోవుని కాపాడుకోవాల్సిన బాద్యత మన అందరిపై ఉందన్నారు.



గోపాష్టమి సందర్భంగా ప్రతి హిందువు గోమాతకి పూజలు చేయాలని, గోసంతతిని కాపాడాలని, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించేంతవరకు విశ్వహిందూ పరిషత్ పని చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ అధ్యక్షులు బత్తుల విజయ్, ఆసరి రమేష్, మురళీమోహన్, వెంకటేశ్వర్లు, మాతృశక్తి జిల్లా సంయోజక ఠాకూర్ తారాబాయ్, బొమ్మకంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్, నవంబర్ 09( ది క్రైమ్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ . ధాన్యం కొనుగోలు , భూపతిపూర్ గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, కాట్నపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ కేంద్రం , ఇంటింటి సర్వే, పెద్దపల్లి పట్టణం ధర్మారం రోడ్డు లోనీ 18 వ వార్డ్ లో ఇంటింటి సర్వే, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ల్యాబ్, ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ లు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ ఏపీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామగిరి ఏఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఈదునూరి స్వామిని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. బదిలీల్లో భాగంగా ఇటీవలే స్వామికి హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ పదోన్నతి లభించింది. పెద్దపల్లిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తుండగా ఈ పదోన్నతి రాగా ఆయనను రామగిరి పోలీస్ స్టేషన్కు రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ చేశారు. ఆయనను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, వెంగలి రాజయ్య, దాసరిగట్టయ్య, బోనాల సత్యం, వెంగళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు అందరూ సహకరించాలి

### పాపిరెడ్డినగర్ బస్తీ మాజీ అధ్యక్షుదు ఊట్ల చంద్రారెడ్డి.



**కూకట్‌పల్లి నవంబర్ 09 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారి శ్రీకారం చుట్టిన కులగణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన సర్వే కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డినగర్ లో సర్వే అధికారులు సిబ్బంది నిర్వహించిన కార్యక్రమంలో శనివారం చంద్రారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సిబ్బందికి సహకరించారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరిస్తూ సిబ్బంది అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాధానాలు చెప్పాలన్నారు. సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా లభించే ఆస్కారం ఉందన్నారు. సర్వే అధికార, సిబ్బంది ముందుగానే ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి కులగణన సర్వేను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ప్రజలంతా హర్షిస్తున్నానని, సర్వే విజయవంతంగా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని చంద్రారెడ్డి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి.బి కన్న రావు, మారెళ్ళ శ్రీనివాస్, వనం ఆంజనేయులు, ఆర్.పి లు రాణి, స్వాతి, స్వర్ణలత, సులోచన వెంకటలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సన్న వడ్లకు 500 బోనస్

### సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు



రామగిరి(ది క్రైమ్ న్యూస్): నాణ్యమైన సన్న వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. శనివారంకమాన్ పూర్ మండలంలోని నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం, జూలపల్లి, సిద్దిపల్లె, పెంచికల్ పేట్ గ్రామాల్లో శనివారం పీ. ఏ.సీ. ఎస్ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తక్కువ ధరకు దళారులకు వరి దాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ.. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. 2024 - 25 ఖరీఫ్ సీజన్కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాల్ కు గ్రేడ్ “ఏ” రకానికి రూ, 2320 లుగా, సాధారణ రకానికి రూ, 2300 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ.. వరి దాన్యం తేమ శాతం 17 ఉండే విధంగా, చెత్త, తాలు, మట్టి పెల్లలు, రాళ్లు పాడైపోయిన, రంగు మారిన, మొలకెత్తని, పురుగు తిన్న దాన్యం, పూర్తిగా తయారు కానీ, ముడుచుక పోయిన దాన్యం, తక్కువ రాకములు మిశ్రమం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు వైనాల రాజు, గుండేటి శ్రీమూర్తి, అడ్వాల చంద్రయ్య, వరాల నరసింహం, మాజీ సర్పంచ్ లు కటకం రవీందర్, శిలారపు అనిత మల్లయ్య, ఆకుల ఓదెలు, మాజీ ఎంపిటిసి శేవ్వా శంకరయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా... ఆదివరహస్వామి కళ్యాణం..!



రామగిరి(ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహాస్వామి క్షేత్రంలో శనివారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్తీక మాసంలో స్వామివారి శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామి వారితో శ్రీదేవి భూదేవి లతో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకకు అధిక సంఖ్యలో భక్తజనులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదులను అందజేశారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రిక్రియేషన్ క్లబ్ పెద్దపల్లి 32వ వార్షిక ఓపెన్ బ్రిడ్జి చాంపియన్ షిప్

### ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు




పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) పెద్దపల్లి పట్టణంలోని స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో రిక్రియేషన్ క్లబ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 32 వ వార్షిక ఓపెన్ బ్రిడ్జి చాంపియన్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్య, సిటి కేబుల్ ఎం.డి కొట్టే సదానందం, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేవీకి ఎంపికైన కుత్బుల్లాపూర్ నివాసిని అభినందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ ,(ది క్రైమ్ న్యూస్) నవంబర్ 09, ఇండియన్ నేవీలో (ఎస్ఎస్ఆర్) లో ఉద్యోగం సాధించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 - చింతల్ డివిజన్ కు చెందిన మేకల మనోహర్ కుమార్తె మేకల ప్రిస్పిల్లా వెస్లీ ఈరోజు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ నేవీలో ఉద్యోగం సంపాదించిన మేకల ప్రిస్మిల్లా వెస్లీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కృషి, పట్టుదలతో జీవితంలో సాధించలేనిది ఏమీ లేదని, బలహీనతలను అధిగమించినప్పుడు ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డేగల రాము, రాచకొండ మురళి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## ఆటల పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ప్రిన్సిపాల్ జగన్నాథం



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 11వతేది నుండి 14వతేది వరకు పదవ జోనల్ ఆటల పోటీలు జరుగనున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో ఏర్పాట్లను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం పరిశీలించి స్పోర్ట్స్ విద్యార్థుల చేత వివిధ, ఆటలను సాదన చేయించారు. కార్యక్రమంలో మానకొండూర్, దేవంపల్లి పీఈటీలు ప్రవీణ్, శివ ప్రసాద్, శేఖర్ లు పాల్గొన్నారు.

## కుల గణనకు ఉపాధ్యాయులు వినియోగించవద్దు



**మణుగూరు,అశ్వాపురం, ది క్రైమ్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను వినియోగించి ఒక పూట బడులు నిర్వహించడం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చెయ్యడానికే అని,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి ఆరోపించారు, ఈ సందర్భంగా పవన్ సాయి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉపయోగించడం అందుకోసం ప్రాథమిక పాఠశాలలో ఈనెల 6 నుండి 30 వరకు ఒక్క పూట స్కూళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన సరికాంతకపోవడం కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యపై పెను ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీణం చేయడానికి కుల గణనకు ఉపాధ్యాయులను ఉపయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని. ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కులగణనకు ఉపాధ్యాయులను ఉపయోగించకుండా ఇతర ఉద్యోగుల ద్వారా కుల గణన సర్వే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు..

# జమాతే ఇస్లామి హింద్ సభలు జరిగేందుకు పూర్తిగా సహకరిస్తాం

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** జమాతే ఇస్లామీ హింద్ జాతీయ మహాసభలు జరిగేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇజ్తెమా ఏర్పాట్లపై మంత్రి సమీక్ష హైదరాబాద్‌లో జరిగే జమాతే ఇస్లామీ హింద్ జాతీయ మహాసభలు సజావుగా సాగేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం జమాఅతె ఇస్లామీహింద్ రాష్ట్రస్థాయి ప్రతినిధులతో కలిసి ఇజ్తెమా ఏర్పాట్లపై సమీక్ష హైదరాబాదులో నిర్వహించారు. ఇజ్తెమా భద్రత, ఫైర్ సేఫ్టీ, మునిసిపల్ శాఖలకు ఆయా బాధ్యతలు అప్పజెప్పారు. తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ( టి ఎస్ పి డి సి ఎల్) నిరంతరాయ విద్యుత్తును అందించడానికి బాధ్యత వహిస్తుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా మురుగునీటి బోర్డు (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి) నిరంతరం నీరు పారిశుద్ధ్య సేవలను అందజేస్తుంది. దేశ నలుమూలల నుంచి వచ్చే జమాఅత్ ప్రతినిధుల కోసం టీఎస్ ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు తప్పక ఉంటుందని మంత్రి ఉద్ఘాటించారు. హాజరైన వారందరికీ సురక్షితమైన సమ్మిళిత వాతావరణాన్ని ప్రోత్సహిస్తూ, వివిధ శాఖల సమన్వయ కృషి సదస్సు విజయవంతానికి దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటువంటి సమావేశాలు మతపరమైన సామాజిక సమ్మిళిత కేంద్రంగా రాష్ట్ర ఖ్యాతిని కొనసాగించడంలో రాష్ట్ర అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పెద్ద ఎత్తున మతపరమైన మరియు సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో హైదరాబాద్ ఖ్యాతి గాంచిందని అన్నారు. 1948 నుండి భారతదేశంలో చురుకుగా ఉన్న సామాజిక, విద్యా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించిన జమాఅత్ సంస్థ మునుపటి విజయవంతమైన సమావేశాల వారసత్వాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.

# సంస్థకు రక్షణతో కూడిన ఉత్పత్తి ముఖ్యం

## ఓసీపీ.1 ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ఉత్పత్తి ముఖ్యమే అయితే రక్షణతో కూడిన ఉత్పత్తి మాత్రం ముఖ్యమని సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్ట్ అధికారి జె. రాజశేఖర్ అన్నారు. నూతన ప్రాజెక్టు అధికారి గా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం ఉదయం ప్రాజెక్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓసీపి.1 ప్రాజెక్ట్ సింగరేణి వ్యాప్తంగా చాలా విశిష్టత కలిగినదని, దేశ వ్యాప్తంగా బొగ్గు గనులకు ఇచ్చే రేటింగ్ లో '5' స్టార్ రేటింగ్ సాధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మన ప్రాజక్ట్ కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో ఇంకా దాదాపు 50% ఉత్పత్తి సాధించాల్సి ఉందని, అందుకు ఉద్యోగులందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి నప్పుడే, లాభాల వాటా పొందగలమని, ఇందుకు ఉద్యోగులందరూ నిర్ణీత పని గంటలను పూర్తిగా వినియోగించు కున్నప్పుడే, ప్రాజక్ట్ కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సకాలంలో సాధించగలమని, ఇందుకు గాను ఉద్యోగులు, సుపర్వైసర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేసి ఓసీపి.1 ప్రాజక్ట్ కు, తద్వారా ఏరియా కు, సంస్థకు భవిషత్తు ఉంటుందన్నారు. ఉత్పత్తి ముఖ్యమే కానీ, రక్షణ లేని ఉత్పత్తి ముఖ్యం కాదని పునరుద్ఘాటించారు. రక్షణతో ఉత్పత్తిని సాధించే దిశలో ఎలాంటి సలహాలు సూచనలైనా యాజమాన్యానికి తెలియజేయాలని, వాటిని తప్పకుండా స్వాగతిస్తామన్నారు. సంస్థ నిర్దేశించిన రక్షణ పరికరాలను విధిగా సరైన పద్దతిలో ధరించాలని, అదే కాకుండా వాహనాలు నడిపేటప్పుడు కూడా హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో గని మేనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఐఎన్‌టియూసి నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, అధికారులు కోటయ్య, ఎల్. వినాయక్, డివైపిఎం సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయికృష్ణ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అడ్రియాల ప్రాజెక్ట్ జీఎం కు "ఇఫ్టు" వినతి పత్రం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏ.ఎల్.పి. మైన్ లో టన్నెల్ కాంట్రాక్టర్ సింగ్ %౨% సన్స్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 5 వెల రూపాయల లాభాల వాటా వెంటనే చెల్లించాలని కోరుతూ.. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయు) నాయకులు శనివారం ఏరియా జనరల్ మేనేజర్ వేంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా కాంటాక్ట్ కార్మికులకు సింగరేణిలో వచ్చిన లాభాల్లో వాటా 5000 ఇచ్చారని, కానీ ఒక్క ఏ.ఎల్.పి ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్మికులు కూడా ప్రాజెక్ట్ లో కోల్ కట్టర్స్ గా డ్రిల్లింగ్ పనులు చేస్తున్నారని, లాభాలు రావడానికి ఇక్కడి కార్మికుల శ్రమ కూడా ఉందనే విషయాన్ని యాజమాన్యం గుర్తించి, వెంటనే వారికి లాభాల వాటా ఇవ్వాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇక వినతి పత్రం అందించిన వారిలో నాయకులు ఈ కార్యక్రమంలో డి.సమ్మయ్య, పి.రాజు, డి.రాజయ్య ఉన్నారు.

## లోపాలు లేకుండా కుటుంబ సర్వేను నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్



**లక్షెట్టిపేట, నవంబర్ 09(ది క్రైమ్ న్యూస్):** లోపాలు లేకుండా కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు వార్డు లో పర్యటించి ఎన్యుమరేటర్ సిబ్బంది తో పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ మాట్లాడుతూ.. కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించి పూర్తి వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని దరఖాస్తు ఫారంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, తహసిల్దార్ దిలీప్ కుమార్, కార్యాలయ మేనేజర్ టీ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి

### యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్



(ది క్రైమ్ న్యూస్)నవంబర్ - 9 భూపాలపల్లి.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సమగ్ర కులగణన సర్వేను రాష్ట్ర ప్రజలందరూ స్వాగతించాలని యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శనివారం భూపాలపల్లి క్రైమ్ న్యూస్ ప్రతినిధికి తెలియజేశారు. ఇన్యుమారేటర్లకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజలు సహకరించాలి.కులగనన ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఏ ప్రభుత్వం అయినా సరే సర్వే చేయించాలి. దీనివల్ల అన్ని కులాలకు, అన్ని రంగాలలోనూ సమ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## అన్ని ఏర్పాట్లతో జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్

### కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి



**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్) :** సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో 11 నుండి 14 వరకు జరగబోయే జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి అన్నారు. శనివారం స్థానిక కళాశాలలో నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రామా కళ్యాణి మాట్లాడుతూ.. జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ,ఖో ఖో, చెస్, క్యారం, అండర్ 14 అథ్లెటిక్స్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో జోనల్ స్థాయి 15 పాఠశాలలు, కళాశాలలు 1500 మంది క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఇంచార్జ్ సట్లం శంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్ మల్లిక, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటీ సమగ్ర కుటుంబ సర్వే

రామగిరి(ది క్రైమ్ న్యూస్):- రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటీ సమగ్ర కుటుంబ సర్వేను రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలోని ,కార్యదర్శి వేణు గోపాల్ , ఫిల్డ్ అసిస్టెంట్ కన్నూరి రాజయ్య, ఆశ వర్కర్ కాదాసి స్వప్న ప్రారంభించడం జరిగింది. ప్రజలు సహకరించి ఇంటికి వచ్చే అధికారులకు తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించి వారికి సహకరించాలని ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు.మన కాంగ్రెస్ అధినేత లోకసభ లో ప్రతిపక్ష నాయకుడు,రాహుల్ గాంధీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖమంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపీసీసీ అద్యక్షులు కుమార్ గౌడ్, మన యువ నాయకులు దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మన ప్రాంతంలో కులగణన జరుపడానికి మనమందరము కృషి చేయాలని కోరారు. గ్రామాల్లోకి వచ్చిన అధికారులకు సహకరించి కులగణన సక్రమంగా జరిగే విధంగా మనం మన వంతు సహకారం అందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఈ సర్వే దేశానికే ఒక తలమానికంగా ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి చింతల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు గోమాతను పూజించాలి

### లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ప్రతి హిందువు గోమాతను పూజించాలి అని ప్రముఖ కాంట్రాక్టర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు.కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని ఆదర్శనగర్ లో శనివారం గోపాష్టమి ( గోకుల ) దినోత్సవాన్ని పురష్కరించుకుని శనివారం గోమాత పూజత్సవ కార్యక్రమాన్ని కమాన్ పూర్ విశ్వహిందూ పరిషత్తు ప్రఖండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాత పూజా విశిష్టతను పూజారి మనోజ్ శర్మ వివరించారు. గోవులో లక్ష్మి, గౌరీ, సరస్వతి మాతలు కొలువై ఉంటారని, మూడు కోట్ల మంది దేవతలు, చతుర్ధశ పురాణాలు నిక్షిప్తమై ఉంటాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. పంచామృతాల్లో గోక్షీరం, నెయ్యి, పెరుగు గోవు నుండి వచ్చేవేనని, వీటితో పాటు గ్మోరీత్రం, గోమయం విశేష ప్రాధాన్యత కలిగినవి తెలిపారు. యజ్ఞ యాగాదుల్లో ఈ గోవు నుండి వచ్చే ఐదింటిని తప్పక ఉపయోగిస్తారని తెలిపారు. గో దూళి సైతం పవిత్రమైనదని వివరించారు. వ్యవసాయంలో గోవుకు ఉన్న ప్రాధాన్యత, గోవు శరీరంలో ఏ భాగంలో ఏ దేవుడు కొలువై ఉన్నాడో వివరించారు. అనంతరం గోమాతలకు మంత్ర పుష్పాలను సమర్పించారు.బియ్యం, బెల్లం, ఆవు పాలతో చేసిన క్షేరాన్నాన్ని తినిపించారు. తదుపరి ఆ క్షీరాన్నాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ విశ్వహిందూ పరిషత్తు ప్రఖండ సూద్దాల మూర్తి, గోశాల నిర్వాహకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సుద్దాల ఉషారేఖ, సంధ్య, పద్మ, అనసూయ, లక్ష్మి, శశికళ, చంద్రకళ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

రామగిరి(ది క్రైమ్ న్యూస్):- పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద ఆదివారం కుల మతాలకు అతీతంగా నిర్వహించే సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బుద్ధుల తిరుపతి యాదవ్, మేకల సంపత్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, శెవ్వ శంకరయ్య యాదవ్, బూస తిరుపతి యాదవ్, మాదాసు మహేష్, జంగిలి కుమార్ యాదవ్, సందెవేళ నాగరాజు యాదవ్ , సాంబరాజు యాదవ్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రథమంగా నిర్వహిస్తున్న సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మండలంలోని నలుమూల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సన్మానం

### రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరేల్లి దేవక్క- కొమరయ్య గౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఇటీవల పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ గా అన్నయ్య గౌడ్ ని నియమించడం జరిగింది. పెద్దపల్లి లో అంతటి అన్నయ్య గౌడ్ ని రామగిరి మండల మాజీ ఎంపీపీ అరేల్లి దేవక్క- కొమరయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్, సంతోష్, బంకు మల్లేష్ పాల్గొన్నారు.

## ముత్తారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి.



ముత్తారం.నవంబర్.09.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండల పోలీస్ స్టేషన్ ను శనివారం రోజున రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పిటిషన్లు,వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని మహిళలు,పిల్లలు,సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. సిబ్బంది పనితీరు,నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ప్రజలతో,ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని తెలుసుకోవడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి గ్రామ పంచాయతీ లు ఆమ్లెట్ గ్రామాలు,బౌగోలిక పరిస్థితులు,లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, పొలిటికల్ సమస్యలు,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాల గూర్చి ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ అధికారుల మరియు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.2023 సంవత్సరం కు ముందు నమోదు కాబడి పెండింగ్ లో ఉన్న కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు,పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని,గంజాయి,మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు,ఎస్ఐ నరేష్,సిబ్బంది ఉన్నారు.

## ముత్తారంలో ఇంటింటి సమగ్ర సర్వే



ముత్తారం.నవంబర్.09.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండలంలోని గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది.సర్వేలో భాగంగా ముందుగా ఇంటింటికి తిరిగి కుటుంబాలను గుర్తించి స్టిక్కర్లను అంటించారు.ఈ నెల 6 నుంచి ఎన్యూమరేటర్లు గ్రామాల్లో వారికి కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్స్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సూచనల మేరకు వివరాలను నమోదు చేస్తున్నారు.ఇందులో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో శనివారం 302 కుటుంబాల నుంచి వివరాలను సేకరించి నమోదు చేసుకున్నట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు.

# ఈ ఆహారాలు పచ్చిగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ పోషకాలు భర్తీ అవుతాయి






అనేక రకాల ఆహారాలు ఉన్నాయి, వాటిలో కొన్ని పచ్చిగా తింటే మరింత ప్రయోజనకరంగా ఉంటాయి, కొన్ని వండినవి మరియు మరికొన్ని గుర్తుంచుకోవాలి.

తినడానికి ముందు కొన్ని ఆహారాలు తినాలని మీరు తగినంత సలహాలను విన్నారా? ఎందుకంటే రాత్రిపూట నానబెట్టిన తర్వాత కొన్ని ఆహారాలు ఆరోగ్యకరంగా మారుతాయి. గుర్తుచేసుకున్న ఆహారాలు అధిక పోషక విలువలను కలిగి ఉంటాయి మరియు ఆక్సలేట్స్ మరియు ఫైటేట్స్ వంటి పోషక నిరోధకాలను తొలగిస్తాయి.

అదనంగా, కొన్ని ఆహారాలను ముందుగా నానబెట్టడం వల్ల శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచుతుంది, అనేక వైరల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన ఆహారాన్ని తింటే, శరీరానికి తగినంత పోషణ లభిస్తుంది మరియు వాటి పోషక నాణ్యత వెంటనే పెరుగుతుంది. అలసటను పోగొట్టి, పొట్టను ఆరోగ్యంగా ఉంచి శరీరానికి శక్తిని అందిస్తుంది.

**గసగసాలు**

గసగసాలు ఫోలేట్, థయామిన్ మరియు పాంతోతేనిక్ యాసిడ్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. గసగసాలలో విటమిన్ బి ఉంటుంది, ఇది జీవక్రియ మరియు బరువు నిర్వహణలో సహాయపడుతుంది. దీనిని ఫ్యాట్ కట్టర్ అని పిలుస్తారు కాబట్టి, బరువు తగ్గాలనుకునే వ్యక్తులకు ఇది గొప్ప ఎంపిక. దీన్ని కడిగి శరీరంలో నిల్వ ఉండే కొవ్వును తగ్గిస్తుంది.

**మెంతులు**

మెంతి గింజలు అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుంచి బయటపడేందుకు ఇది చక్కటి మార్గం. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ మెంతి గింజలు వేసి, ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. మీ జీర్ణకోశ ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఈ ఇంటి చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మెంతి గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి ఎందుకంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి.

**మామిడికాయలు**

మామిడి చాలా మందికి ఇష్టమైన పండు. కానీ వాటి నుంచి వచ్చే తెల్లటి ద్రవం ఫైటిక్ యాసిడ్, యాంటీ న్యూట్రియంట్. తినడానికి ముందు మామిడి పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషక అవరోధం తొలగిపోతుంది. ఇది మామిడిని మరింత జీర్ణం చేస్తుంది, తక్కువ వేడిని ఉత్పత్తి చేస్తుంది మరియు పోషక సాంద్రతలను అందిస్తుంది. కాబట్టి మామిడికాయలను తినడానికి ముందు నానబెట్టాలి.

**అవిసె గింజలు**

అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నానబెట్టిన అవిసె గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య ఉన్న రోగులకు వారి శరీరంలోని మంచి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా సహాయపడుతుంది. అవిసె గింజలో ఫైబర్ కూడా ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీ పొట్టను మంచి స్థితిలో



ఉంచడానికి ఈ పదార్థాన్ని ఉదయం ఖాళీ కడుపుతో తినాలి.

**బాదం**

రాత్రంతా నానబెట్టిన బాదంపప్పులు అధిక పోషకాలను కలిగి ఉంటాయి, అధిక రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ నుండి ఉపశమనం కలిగిస్తాయి. నానబెట్టిన బాదంపప్పులను తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది, శరీరానికి శక్తినిస్తుంది మరియు చర్మం మెరుస్తుంది.

**ఎండుద్రాక్ష**

ఎండుద్రాక్షలో ఐరన్ మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల మీ చర్మం కాంతివంతంగా మారుతుంది. చాలా మంది మహిళలు ఇనుము లోపంతో బాధపడుతున్నారు మరియు ఎండుద్రాక్ష చికిత్సకు ఉత్తమ పరిష్కారం.

# చెట్టినాడ్ ఇడ్లీ పొడి

మీకు ఇడ్లీ పౌడర్ ఇష్టమా? ఇడ్లీ పొడితో దోసె తినని వారు ఎవరుంటారు? మీరు అదే సమయంలో చెట్టినాడ్ వంటకాలను ఇష్టపడుతున్నారా? తర్వాత ఇంట్లోనే చెట్టినాడ్ స్టైల్ ఇడ్లీ పౌడర్ ను తయారు చేసుకుని తినండి. ఈ చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఇడ్లీ దోసెకే కాదు రైస్ తో కూడా తింటే అద్భుతం. మీ ఇంట్లో మధ్యాహ్న భోజనంలో ఏం వేసుకుని తినాలి అనే ఆలోచన ఉంటే, చెట్టినాడ్ ఇడ్లీ పొడి ఉంటే చాలు, అందులో నెయ్యి వేసుకుని తినవచ్చు. చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఎలా చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ రిసిపి సాధారణ వంటకం క్రింద ఉంది. దీన్ని చదివి, రుచి ఎలా ఉందో మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి.

**అవసరమైనవి:**

పప్పు - 1/2 కప్పు, వేరుశెనగ - 2 టేబుల్ స్పూన్లు, ఎండుమిరపకాయలు - 10, నువ్వులు - 1/2tsp, కరివేపాకు - కొద్దిగా, గుమ్మడికాయ పొడి - 1/4 tsp, ఉప్పు - రుచికి సరిపడా

**రెసిపీ తయారీ విధానం:**

ముందుగా పప్పు, శనగపప్పు, నువ్వులు, కరివేపాకులను విడివిడిగా వేయించి బాణలిలో వేసి చల్లారనివ్వాలి. తర్వాత మిక్సీ జార్ లో వేసి కొద్దిగా చల్లారిన పదార్థాలన్నింటి వేసి, ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత గాలి చొరబడని డబ్బాలో వేసి చెట్టినాడ్ ఇడ్లీ పొడి సిద్ధం చేసుకోవాలి. ఈ ఇడ్లీ పొడిని అవసరమైనప్పుడు నెయ్యితో కలిపి తింటే సూపర్ గా ఉంటుంది.

**గమనిక:**

ఇడ్లీ పొడికి కావాలంటే ఇంకా పచ్చిమిర్చి వేసుకోవచ్చు. మీరు వేరుశెనగ వేయకూడదనుకుంటే, మీరు దానిని దాటవేయవచ్చు. నాణ్యమైన పప్పు పొడి మరియు నువ్వులు రెండింటినీ ఎల్లప్పుడూ వాడండి. అది ఒక్కటే మంచి రుచిని మరియు సువాసనను ఇస్తుంది.



# మీరు అతిగా నిద్రపోతున్నారా...



రాత్రి మంచి నిద్ర ఎంత ముఖ్యమో మనమందరం విన్నాము. కానీ ఇంతవరకు సరిగ్గా తీసుకోలేదు. అది మనకు అందించే అనేక ప్రయోజనాలను మనం మరచిపోతాము. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా మానవ మనస్సు నిద్రపోదని గుర్తుంచుకోండి. ఇది చురుకైన మానసిక స్థితి, ఇక్కడ శరీరం తనను తాను రిపేర్ చేయడానికి, కణాలను పునరుత్పత్తి చేయడానికి, మన రోగనిరోధక వ్యవస్థ యొక్క పనితీరును పునరుద్ధరించడానికి మరియు మనస్సును శాంతపరచడానికి పనిచేస్తుంది. బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడంలో నిద్ర ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, చాలామందికి దాని గురించి తెలియదు. మంచి బరువు తగ్గించే ప్రయాణానికి ఆరోగ్యకరమైన నిద్ర కీలకం. అదే కారణంతో, బరువు తగ్గించే ప్రయాణంలో ఉన్నవారు విశ్రాంతి, కోలుకోవడం మరియు నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాబట్టి, రాత్రి మంచి నిద్ర బరువు తగ్గడానికి సహాయపడుతుంది, నిద్రలేమి ఒక అవరోధంగా ఉంటుంది. ఈ కథనంలో, అదనపు కిలోల బరువును తగ్గించడంలో మరియు ఫిట్‌గా జీవించడంలో మీకు సహాయపడడంలో నిద్ర మంచి పాత్రను పోషించే కొన్ని ఇతర మార్గాలను ఇక్కడ మనం పరిశీలిస్తాము.

**నిద్రలేమి**

నిద్రలేమి, లేదా పేలవమైన, చెదిరిన నిద్ర విధానాలు జీవక్రియ మరియు హార్మోన్లలో మార్పులకు కారణమవుతాయి, ఇది ఆకలి మరియు ఆకలిని పెంచుతుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది. కాబట్టి, మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు మంచి నిద్రను మరియు మంచి ప్రశాంతమైన నిద్రను కలిగి ఉండాలి. ఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండిఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండి

**జీవక్రియను బలపరుస్తుంది**

మంచి రాత్రి నిద్ర శరీరం యొక్క జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. తగినంత నిద్ర లేని వ్యక్తులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. నిద్రలేమి జీవక్రియ అసాధారణతలకు దారితీస్తుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది**

తగినంత నిద్ర ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్థితిని పెంచుతుంది. ఒత్తిడి మరియు ఊబకాయం మధ్య లింక్ ఉంది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఒత్తిడి మీ బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒక్క వారంలో కొవ్వు తగ్గించుకోవాలనుకుంటున్నారా? శరీరాన్ని రీఛార్జ్ చేస్తుంది మరియు మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకుంటుంది మన మెదడు అన్ని సమయాలలో నడుస్తున్నప్పటికీ, దానికి విరామం అవసరం. నిద్ర మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది మరియు దానికి తగిన స్థలాన్ని ఇస్తుంది. మీరు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మంచి నిద్రను కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే నిరంతరం పనిచేసే మెదడు బాగా తెలిసిన లేదా సరైన నిర్ణయాలు తీసుకోదు.



**శక్తి స్థాయిలను పెంచుతుంది**

మీరు బాగా విశ్రాంతి తీసుకుంటే, మరుసటి రోజు మీరు శక్తిని పొందుతారు. నిద్రలో ఉన్న శక్తిని శరీరం భద్రపరుస్తుంది. ఆ శక్తి రాబోయే రోజుల్లో ముఖ్యమైన పనులకు ఉపయోగించబడుతుంది.

**రోగనిరోధక శక్తిగా పనిచేస్తుంది**

నిద్రలేమి సమస్య కారణంగా మీరు వైరస్‌లు మరియు ఇన్‌ఫెక్షన్‌లకు గురయ్యే అవకాశం ఉంది. మనం నిద్రపోతున్నప్పుడు, శరీరం యొక్క వివిధ విధులకు ఉపయోగించే శక్తిని రోగనిరోధక వ్యవస్థ మాత్రమే ఉపయోగించుకుంటుంది. ఒక రాత్రి మంచి నిద్ర శరీరానికి సమతుల్య రోగనిరోధక వ్యవస్థను కలిగి ఉంటుంది, ఇది వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడగలదు. మనం నిద్రపోతున్నప్పుడు శరీరం స్వయంగా నయం అవుతుంది మరియు గాయాలు పగటిపూట కంటే రాత్రిపూట వేగంగా మానుతాయి.

**మంచి నిద్ర రొటీన్‌ను ఎలా అనుసరించాలి?**

ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి మీరు ప్రతిరోజూ 7-9 గంటల నిద్రను పొందడం ముఖ్యం. మీరు నిద్రతో మిళితం చేయగల ఇతర అలవాట్లు ఉన్నాయి, ఇవి బరువు తగ్గడానికి మరియు మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో మీకు సహాయపడతాయి:కెఫిన్ వినియోగం తగ్గించాలి:పడుకునే ముందు మీ స్క్రీన్ మరియు గాడ్జెట్ వినియోగాన్ని నియంత్రించండి ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. మిమ్మల్ని మీరు హైడ్రేట్ చేసుకోండి.



# చెరకురసం తీసేప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా కూడా కలిపి నలగ్గొడుతున్నారా..

ప్రపంచంలోని ఉష్ణమండల దేశాలన్నింటిలోనూ విరివిగా వాడుకలో ఉన్న పానీయం చెరకురసం. భారత ఉపఖండం, దక్షిణాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో చెరకురసం విరివిగా దొరుకుతుంది. ఈ ప్రాంతాల్లో వేసవిలో చెరకురసం వినియోగం మరింత ఎక్కువగా ఉన్నాయి. చెరకురసం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. అయితే, చెరకురసం తీసే యంత్రం శుభ్రత, చెరకురసం అమ్మేచోట ఉన్న పరిసరాల శుభ్రత వంటివి కాస్త గమనించి తీసుకోవడం మంచిది. చెరుకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలుచక్కెర ఎక్కువగా ఉండే చెరకురసం ఇట్టే సూక్ష్మజీవులను ఆకర్షిస్తుంది. జాగ్రత్తలు తీసుకోకుండా, చెరకురసం తీసుకుంటే లేనిపోని వ్యాధుల బారినపడే ప్రమాదం లేకపోలేదు. చాలాచోట్ల చెరకురసం తీసేటప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా వంటివి కూడా కలిపి చెరకును నలగ్గొడతారు. వీటివల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. చెరకురసం తక్షణ శక్తిని, ఎండతాకిడి నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. చెరకు రసంలోని క్యాల్షియం ఎముకలకు పటుత్వాన్ని ఇస్తుంది. ఇందులోని ఎంజైమ్స్ జీర్ణకోశంలోని సమతుల్యతను కాపాడి, కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. తియ్యని రుచి కోసం రసాయనాలతో కూడిన కూల్‌డ్రింకుల కంటే సహజమైన తీపితో కూడిన చెరకురసం తీసుకోవడమే మేలు.

## మీ కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచే...

# ఆకులు



కిడ్నీలు మన శరీరంలో ముఖ్యమైన అవయవం. ఇవి శరీరం నుంచి మూత్రం, విషాన్ని తొలగించడానికి సహాయపడ తాయి. మూత్రపిం డాలు రక్తం నుంచి అదనపు నీటిని, వ్యర్థాలను తొలగించి.. మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్రపిం డాలు నత్రజని, పొటాషియం, సోడియం, ఫాస్ఫేట్ వంటి పదార్థాలను యూరిన్ ద్వారా బయటకు పంపిస్తుంది. మూత్రపిం డాలు ద్రవ సమతు ల్యతను నియంత్రి స్తాయి, రక్తపోటును నియం త్రించ డానికి సహాయ పడే హార్మోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని కిడ్నీలు ప్రేరేపిస్తాయి. కిడ్నీలు ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించే ఎరిథ్రోపోయిటిన్ అనే హార్మోన్‌ను కూడా ఉత్పత్తి చేస్తాయి. కిడ్నీల పనితీరు మంద గిస్తే.. వాటిలో విషపదా ర్థాలు పెరుకు పోతాయి. దీని కారణంగా, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఇన్ఫెక్షన్, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులను కలిగిం చవచ్చు. మీ కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేసే ఆకుల గురించి డాక్టర్ కపిల్ త్యాగి ఈ స్టోరీలో వివరించారు.









పునర్నవ.. పునర్నవ ఆకులకు శరీరం నుంచి మూత్రం, విషాన్ని తొలగించే సామర్థ్యం ఉంది. ఇది మూత్రపిండాల నుంచి టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పునర్నవ మూత్ర నాళాల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఈ ఆకుకూర కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచి, మెరుగ్గా పనిచేయటానికి కావాల్సిన పోషణనిస్తుంది. ఇందు కోసం పునర్నవ ఆకులను శు భ్రం చేసి ఎండలో ఆరబె ట్టాలి. ఈ ఆకులను నీటిలో మరిగించి, అవి చల్లారిన తర్వాత ఫిల్టర్ చేసి తాగండి. ఈ కషాయాన్ని రోజూ రెండు సార్లు తాగితే.. కిడ్నీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. మీ ఆహారంలోనూ పునర్నవను చేర్చుకోవచ్చు.?

**ఆకాకరకాయతో.. జలుబు, దగ్గుకు చెక్ పెట్టేయండి..!**

కొత్తిమీర... కొత్తిమీరు మీ మూత్రనాళాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిలో కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచే యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. కిడ్నీల్లో రాళ్లను నివారిం చడానికి, ఆ సమస్యను దూరం చేయడానికి కొత్తిమీరు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని కోసం చిన్న కట్ట కొత్తిమీరను ముక్కలుగా కట్ చేసుకోవాలి. దీన్ని ఒక గ్లాస్ నీటిలో మరిగించి, అందులో తరిగిన ఆకులను వేయాలి. దీన్ని మీడియం మంట సుమారు 5-10 నిమిషాల పాటు మరిగించాలి. ఇది చల్లారిన తర్వాత వడకట్టి తాగండి. ఇలా చేస్తే మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.? పారిజాత ఆకులు.. పారిజాత ఆకులలో యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. ఇవి కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ కిడ్నీ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి మూడు పారిజాత ఆకులను గ్లాసు నీటిలో మరిగించి తాగండి. రోజూ ఒక గ్లాస్ తాగితే మంచిది.

తులసి ఆకులు.. తులసి ఆకుల్లో యాంటీవైరల్ గుణాలు ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీని కోసం, కొన్ని ఆకులను శుభ్రం చేసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. ఒక కప్పు నీరు మరిగించి, అందులో తరిగిన ఆకులను జోడించండి. మీడియం మంట మీద 5-7 నిమిషాలు నెమ్మదిగా మరిగించాలి. ఇది చల్లారిన తర్వాత వడపోసి.. తాగండి. గోక్షుర ఆకులు.. గోక్షుర ఆకులు మూత్ర నాళాల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. మూత్రపిండాల నుంచి విషాన్ని, వ్యర్థపదార్థాలను సమర్థవంతంగా తొలగిస్తుంది. కొన్ని గోక్షుర ఆకులను శుభ్రం చేసి.. చిన్న ముక్కలగా కట్ చేసుకోండి. ఒక కప్పు నీటిలో ఈ ఆకులు వేసి, 5-7 నిమిషాలు నెమ్మదిగా మరిగించాలి. ఈ టీ చల్లారిన తర్వాత, ఫిల్టర్ చేసి తాగండి. ఇవేకాకుండా.. మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ, పోషకాహారం, తగినన్ని నీళ్లు తాగితే.. మీ కిడ్నీ ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

## అవని

## డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, ):** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మొదటి జన్మదిన వేడుకలకు తార్నాక డిప్యూటీ మేయర్ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. టి టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని బర్త్డే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలంటూ తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో పేర్కొన్నట్టే ఆరు పతకాల అమలు తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. దాంతోపాటే మూసి నది ప్రక్షాళనతో నగర ప్రజలతోపాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని... మూసి పరిరక్షణ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు. ఎల్లకాలం ప్రజలతో ఉంటూ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్,ప్రవీణ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామల రమని, నరసింహ, ఖుదుస్, జల్ల బాబు మరియు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్

### ఎల్ఐసీ లాభంలో క్షీణత..



**దిల్లీ:** ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ త్రైమా సిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండ లోన్ పద్ధతిన రూ.7621 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.7,925 కోట్లతో పోలిస్తే లాభం 4 శాతం మేర క్షీణించింది. తొలి ప్రీమియం వసూళ్లు పెరిగినా.. ఇతర ఆదాయం తగ్గడంతో లాభం తగ్గుముఖం పట్టింది. సమీక్షా త్రైమాసికంలో ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ మొత్తం రూ.1.07 లక్షల కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం రూ.2.01 లక్షల కోట్ల నుంచి రూ.2.29 లక్షల కోట్లకు పెరిగింది. మొత్తం ఖర్చులు రూ.1.94 లక్షల కోట్ల నుంచి రూ.2.22 లక్షల కోట్లకు చేరాయి. ఇతర ఆదాయాలు గతేడాది రూ.248 కోట్లుగా ఉండగా.. సమీక్షా త్రైమాసికంలో రూ.145 కోట్లకు తగ్గినట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. రెండో త్రైమాసికంలో తొలి ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం 12 శాతం మేర పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.9,988 కోట్లుగా ఉన్న తొలి ప్రీమియం వసూళ్లు రూ.11,201 కోట్లకు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో వ్యక్తిగత విభాగంలో 91.70 లక్షల కొత్త పాలసీలను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. జీవిత బీమా విషయంలో 61.07 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉంది. గతేడాది తొలి అర్ధ భాగంలో ఈ వాటా 58.50 శాతంగా ఉంది. ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఎన్ఎస్ఈలో 1.5 శాతం క్షీణించి రూ.915.55 వద్ద ముగిసింది.

## ఎస్‌బీఐ సిబ్బంది అప్రమత్తతతో

## 13 లక్షల రూపాయల సైబర్ మోసం తప్పిన ఘటన

**హైదరాబాద్:** సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. సైబర్ నేరాల నుండి తమని తాము రక్షించుకోవడానికి, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలను జాగ్రత్తగా కాపాడుకోవడానికి, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి తమ వినియోగదారు లకు అవగాహన కల్పిస్తోంది.(ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ ఏ.సి. గార్డ్స్ శాఖలో పనిచేస్తున్న సుర్య స్వాతి ద్వాదశి అనే బ్యాంకు సిబ్బంది ఓ ఖాతాదారుడి యొక్క 13 లక్షల రూపాయలను సైబర్ మోసం నుండి కాపాడారు. గత నాలుగు రోజులుగా డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు గురవుతున్న ఆ వినియోగదారుడు నిన్న మరో బ్యాంకుకు తన డబ్బును బదిలీ చేయడానికి ఏసీ గార్డ్స్ బ్యాంకు శాఖకు వచ్చారు. అతను ఒత్తిడికి గురై వాట్సాప్‌లో ఎవరితోనో నిరంతరం మాట్లాడుతుం డటం గమనించిన బ్యాంకు సిబ్బంది, ఆయన సైబర్ దాడికి గురవుతున్నారని గ్రహించి బ్రాంచ్ మేనేజర్ కమలాకర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకు సిబ్బంది పదే పదే అభ్యర్థించినప్పటికీ, అతను వినకుండా డబ్బు బదిలీ చేయాలని పట్టుబట్టారు. కానీ బ్యాంకు సిబ్బంది చాకచక్యంగా నిన్న, ఈరోజు డబ్బు బదిలీని ఆలస్యం చేశారు. ఈరోజు మళ్లీ డబ్బు బదిలీ అతను బ్యాంకుకు వచ్చారు. బ్రాంచ్ మేనేజర్ కమలాకర్ అతను సైబర్ నేరానికి బలైపోతున్నారని, మోసగాళ్ల బెదిరింపులకు లొంగవద్దని ఒప్పించారు. ఆపై బ్రాంచ్ మేనేజర్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించడంతో చివరికి అతని ఖాతా నుండి డబ్బు బదిలీని నిలిపివేయగలిగారు. చివరకు తాను సైబర్ దాడికి గురైనట్లు గ్రహించిన సదరు వినియోగదారుడు, ఎస్‌బీఐ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు / కార్యకలాపాలను ఎదుర్కొంటున్న వినియోగదారులు 1930 నంబర్‌కు ఫోన్ చేసి సైబర్ భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు, సైబర్ నేరాలు లేదా మోసాల సంఘటనలను వెంటనే నివేదించాలని బ్యాంక్ తెలియజేసింది. www.cybercrime.gov.in అనే అధికారిక ప్రభుత్వ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చునని బ్యాంకు వివరించింది.

## టాటా మోటార్స్ లాభం రూ.3,450 కోట్లు..



ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,450 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,832 కోట్ల నికర లాభంతో పోలిస్తే 9.9 శాతం క్షీణత నమోదైంది. సమీక్షా త్రైమాసికంలో టాటా మోటార్స్ ఆదాయం రూ.1,00,534 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆదాయం రూ.1,04,444 కోట్లుగా నమోదైంది. మొత్తం ఖర్చులు రూ.97,330 కోట్లుగా ఉందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్ ఎన్ఎస్ఈలో 1.98 శాతం క్షీణించి రూ.803 వద్ద స్థిరపడింది.

**నష్టాల్ని తగ్గించుకున్న ఓలా..** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల్లో ఏకీకృత ప్రాతిపదికన నికర నష్టాన్ని రూ.524 కోట్ల నుంచి రూ.495 కోట్లకు తగ్గించుకుంది. ఆదాయం 39 శాతం పెరిగి రూ.873 కోట్ల నుంచి రూ.1,214 కోట్లకు పెరిగినట్లు ఓలా ఎలక్ట్రిక్ శుక్రవారం ప్రకటించింది. ముడి సరుకు ధరలు తగ్గడం, విక్రయాలు పెరగడంతో నష్టాలు తగ్గినట్లు పేర్కొంది. అక్టోబర్‌లో 50 వేల వాహనాలు విక్రయించి 30శాతం మార్కెట్ వాటాతో ఈ విభాగంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఫలితాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేర్ ఎన్ఎస్ఈలో 2.47శాతం క్షీణించి రూ.72.72 వద్ద ముగిసింది.

## డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్.. తొలి మారుతీ కారు ఇదే..!

ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైర్ అరుదైన ఘనత సాధిం చింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబందించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతీ సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ.. డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం గమనార్హం. స్వచ్ఛందంగా మారుతీ ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకు గాను 31.24 పాయిం ట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకు గాను 39 పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి.

**పెట్టుబడిగా వెండి ఎంత లాభం?** ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక మార్పులతో కొత్త తరం డిజైర్‌ను మారుతీ సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబర్ 11న ధర, ఇతర వివరాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతీ సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.





# వలస పక్షులు

**నీలాకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పిట్టలకు ఎల్లలుండవు. ఆకాశమే వాటి హద్దు. రెక్కల సత్తువకొద్దీ ఎక్కడికంటే అక్కడకు హాయిగా ఎగిరిపోవడమే వాటికి తెలుసు. దారుల్లో తారసిల్లే తరులు గిరులు సాగరులను దాటి కోరుకున్న చోటుకు అవి రివ్వున చేరుకోగలవు. అప్పటి వరకు ఉంటున్న వాతావ రణంలో కాస్త మార్పు కనిపించగానే, అనుకూల వాతా వరణం ఉండే చోటును వెదుక్కుంటూ ఎంతదూ రమైనా ఎగురుతూ పోవడమే వాటికి తెలుసు. వేల మైళ్లు ఎగురుతూ ప్రయాణిస్తూ, అనువైన చోటు దొరకగానే అక్కడ వెంటనే వాలిపోయి, కిలకిల రావాలతో సందడి చేస్తాయి. అక్కడ ఉండే జనాలకు కనువిందు చేస్తాయి. వలస వాటి జీవనశైలి. శీతాకాలం మొదలయ్యే తరుణంలో ఏటా దంచనుగా గుంపులు గుంపులుగా ఇక్కడకు వలస వస్తాయి. వేసవి మొదలవుతూనే తిరిగి తమ తమ నెలవులకు ఎగిరిపోతాయి. మన దేశానికి ఏటా వచ్చే వలస పక్షుల గురించి ఒక విహంగ వీక్షణం...**

మన దేశంలో వలస పక్షుల సీజన్ ఏటా సెప్టెంబర్ నెలాఖరు లేదా అక్టోబర్ మొదటి వారం నాటికి మొదలవుతుంది. సైబీరియా, రష్యా, టర్కీ, తూర్పు యూరోప్ వంటి అత్యంత సుదూర ప్రాంతాలు సహా ఇరవై తొమ్మిది దేశాల నుంచి ఈ పక్షులు వేలాది కిలోమీటర్ల దూరాన్ని అధిగమించి, ఇక్కడకు అతిథుల్లా వచ్చి వాలతాయి. వీటి రాకపోకల్లో ఏనాడూ క్రమం తప్పదు. మన దేశానికి 1,349 జాతులకు చెందిన లక్షలాది పక్షులు వస్తాయి. వీటిలో 212 పక్షిజాతులు ప్రమాదం అంచున ఉన్నట్లు పర్యావరణవేత్తలు ఇప్పటికే గుర్తించారు. వీటిని కాపాడుకోకుంటే, ఇవి త్వరలోనే అంతరించిపోయే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. ఏటా మన దేశానికి వచ్చే పక్షులు ఇక్కడి సరోవర తీరాలను, తడి నేలలు గల ప్రదేశాలను తమ ఆవాసాలుగా ఎంచుకున్నాయి. ఇవి స్వయంగా ఎంపిక చేసుకున్న ప్రదేశాల్లో తప్ప మరెక్కడా వీటి సందడి కనిపించదు. అందుకే వలస పక్షులు చేరే ప్రదేశాల్లో ఏటా సీజన్‌లో పర్యాటకుల సందడి కూడా కనిపిస్తుంది. వలస పక్షుల ఆవాసాలలో వాటి రక్షణ కోసం ప్రభుత్వం అభయారణ్యాలను ఏర్పాటు చేసింది.

### వలసపక్షుల విడిది కేంద్రాలు

మన దేశంలో ఏటా వలసపక్షులు విడిది చేసే ప్రదేశాలు చిన్నా చితకా కలుపుకొని దాదాపు ఇరవైకి పైగానే ఉన్నాయి. దేశంలోనే అతిపెద్ద పక్షుల అభయారణ్యం గుజరాత్‌లో ఉంది. అది నల సరోవర్ అభయారణ్యం. అహ్మదాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలోని నల సరోవర తీరంతో పాటు, చుట్టుపక్కల 120 చదరపు కిలోమీటర్లలో విస్తరించిన తడినేలల్లోని చెట్టూ చేమలన్నీ ఈ సీజన్‌లో వలసపక్షుల రాకతో సందడిని సంతరించుకుంటాయి. గుజరాత్‌లోనే కచ్ ప్రాంతంలో ఉన్న గ్రేట్ ఇండియన్ బర్డ్ సాంక్చ్యురీకి కూడా పెద్దసంఖ్యలో వలసపక్షులు వస్తుంటాయి. మన దేశంలో వలసపక్షులు చాలా విరివిగా కనిపించే ప్రదేశాల్లో ఒడిశాలోని చిలికా సరస్సు ముఖ్యమైనది. ఆసియాలోనే అతిపెద్ద ఉప్పునీటి సరస్సు అయిన చిలికా సరస్సు 1100 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంటుంది. ఈ సరస్సు, దీనిలోని రెండు దీవులు, సరస్సు పరిసరాల్లోని తడినేలల్లో ఉండే చెట్టు చేమలన్నీ ఈ సీజన్‌లో వలస పక్షులతో కళకళలాడుతూ కనిపిస్తాయి. గత ఏడాది దాదాపు పన్నెండు లక్షలకుపైగా వలస పక్షులు చిలికా తీరానికి చేరుకున్నాయి. ఒడిశాలోని కేంద్రపడా జిల్లా భితరకనికా జాతీయ అభయారణ్యానికి కూడా వలస పక్షులు పెద్దసంఖ్యలోనే వస్తుంటాయి. ఇక దేశంలోని రెండో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు అయిన పులికాట్ కూడా వలస పక్షులకు విడిది కేంద్రంగా ఉంటోంది. ఆంధ్రప్రదేశ్-తమిళనాడులలో విస్తరించిన ఈ సరస్సు విస్తీర్ణం 250-450 కిలోమీటర్ల వరకు ఉంటుంది.


పులికాట్ సరస్సు, పరిసర ప్రాంతాలతో కలుపుకొని పులికాట్ సరస్సు పక్షుల అభయారణ్యం 759 చదరపు కిలోమీటర్లలో విస్తరించి, సీజన్‌లో వలస పక్షులతో కళకళలాడుతూ కనువిందు చేస్తుంది. దేశంలో వలస పక్షులు పెద్దసంఖ్యలో చేరుకునే ముఖ్యమైన విడిది కేంద్రాల్లో రాజస్థాన్‌లోని భరత్‌పూర్ పక్షుల అభయారణ్యం ఒకటి. ఇక్కడ సీజన్‌లో వలసపక్షులతో పాటు ఏడాది పొడవునా స్థానికంగా ఈ అభయారణ్యంలో సంచరించే కుందేళ్లు, జింకలు, కృష్ణజింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, పులులు, చిరుతపులులు, మనుబోతులు వంటి వన్యజంతువులు కూడా కనిపిస్తాయి. హర్యానాలోని సుల్తాన్‌పూర్ పక్షుల అభయారణ్యం, గోవాలోని సలీం అలీ పక్షుల అభయారణ్యం, కేరళలోని కుమారకోం పక్షుల అభయారణ్యం, తమిళనాడులోని వేదాంతంగళ్ పక్షుల అభయారణ్యం, ఆంధ్రప్రదేశ్‌లోని హార్సిలీ హిల్స్ సమీపంలోని కౌండిన్య పక్షుల అభయారణ్యం, కొల్లేరు సరస్సు వద్ద ఉప్పలపాడు పక్షుల అభయారణ్యం. మహారాష్ట్రలోని వడుజ్ పట్టణం వద్ద మాయానీ పక్షుల అభయారణ్యం, ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతంలోని చంద్రశేఖర్ ఆజాద్ పక్షుల అభయారణ్యం, రాయ్‌బరేలీ సమీపంలో సమస్‌పూర్ పక్షుల అభయారణ్యం, కేరళలోని తట్టెకడ్ పక్షుల అభయారణ్యం, కర్ణాటకలోని మాండ్య జిల్లాలో రంగతిట్టు అభయారణ్యం, పశ్చిమబెంగాల్‌లో కోల్‌కతా శివార్లలోని చింతామణి కర్ పక్షుల అభయారణ్యం తదితర ప్రాంతాల్లో ఏటా అక్టోబర్-మార్చి మధ్య కాలంలో వలస పక్షుల సందడి కనిపిస్తుంది. రంగు రంగుల్లో కనిపించే అరుదైన పక్షులను తిలకించడానికి దేశాల విదేశాలకు చెందిన పర్యాటకులు పెద్దసంఖ్యలో ఈ అభయారణ్యాలకు వస్తుంటారు. ఇవే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా తేలుకుంచి, తేలినీలాపురం గ్రామాల పరిసర ప్రాంతాలకు కూడా వందలాదిగా వలసపక్షులు వస్తుంటాయి.

### రకరకాల పక్షులు... రంగురంగుల పక్షులు...

సుదూర తీరాల నుంచి ఎగురుతూ మన దేశంలో విడిది చేయడానికి వచ్చే రకరకాల పక్షులు, రంగు రంగుల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. వీటిలో కొన్ని పరిమాణంలో చాలా పెద్దగా ఉంటాయి. మరికొన్ని గుప్పిట్లో పట్టేంత చిన్నగా కూడా ఉంటాయి. వేలాది మైళ్లు దాటి అవి ఇక్కడకు చేరుకోవడమే ఒక ప్రకృతి విచిత్రం.

వాటి స్వస్థలాల్లో శీతాకాలంలో మంచుగడ్డ కట్టే పరిస్థితులు ఉండటం వల్ల అక్కడ అవి ఆ కాలంలో మనుగడ సాగించలేవు. అందుకే సమశీతల వాతావరణాన్ని వెదుక్కుంటూ అవి ఇక్కడకు చేరుకుంటాయి. మన దేశంలో వేసవి తీవ్రత ఎక్కువ కావడంతో వేసవి మొదలవుతూనే, ఇవి స్వస్థలాలకు తిరుగుముఖం పడతాయి. ఇక్కడ ఉన్నంతకాలం అనువైన చోట్ల గూళ్లు కట్టుకుంటాయి. గుడ్లు పెడతాయి. వాటిని పొదిగి పిల్లలను చేస్తాయి. పిల్లలకు రెక్కలొచ్చే నాటికి వాటి తిరుగుప్రయాణ కాలం మొదలవుతుంది.

వలస పక్షుల రాకపోకలు సజావుగా సాగుతున్నాయంటే, ప్రకృతి సమతుల్యత బాగున్నట్లే! వీటిలో కొన్ని జాతుల పక్షుల మనుగడ ప్రమాదం అంచుకు చేరుకుంటూ ఉండటమే కొంత ఆందోళన కలిగించే అంశం. 'ఎక్కువగా సరోవర తీరాలకు చేరుకునే వలస



పక్షులకు, సరోవరాల పరిసరాల్లోని చిత్తడి నేలలే ప్రధాన ఆవాసాలు. చిత్తడి నేలల్లో ఎలాంటి మార్పులు వచ్చినా, ఇక్కడకు వచ్చే వలస పక్షులకు ఇబ్బందే! రకరకాల జాతులకు చెందిన కొంగలు, రకరకాల జాతులకు చెందిన బాతులు, రంగురంగుల రామచిలుకలు, గిజిగాళ్లు, మైనాలు, విదేశీ పావురాలు, రకరకాల గద్దలు, డేగలు, రాబందులు, ఎన్నో చిత్ర విచిత్రమైన చిన్నిచిన్ని పిట్టలు ఇక్కడకు సీజన్‌లో వలస వస్తుంటాయి. వాటిలో గేటర్ ఫ్లమింగో, లెస్సర్ ఫ్లమింగో, గ్రేట్ వైట్ పెలికాన్, కాస్పియన్ టెర్న్, యురేషియన్ బిట్టెర్న్, యురేషియన్ స్పూన్‌బిల్, బ్లాక్ క్రెస్టెడ్ బుల్‌బుల్, బ్లాక్ నేపెడ్ మోనార్క్, ఈజిప్షియన్ వల్చర్, ఎమరాల్డ్ డవ్, లాఫింగ్ డవ్, రాక్ డవ్, టఫ్టెడ్ డక్, ఇండియన్ స్పాట్ బిల్‌డ్ డక్.. లిటిల్ స్విఫ్ట్, వాటర్‌కాక్, ఆసియన్ ఓపెన్‌బిల్, గ్రేట్ ఎగ్రెట్, ఇంటర్మీడియట్ ఎగ్రెట్, కెంటిష్ ప్లవర్, గ్రేటర్ సాండ్‌ప్లవర్, రివర్ లాప్‌వింగ్, బ్రాడ్‌బిల్‌డ్ సాండ్‌పైపర్, గ్రేటర్ క్రెస్టెడ్ టెర్న్, లెస్సర్ క్రెస్టెడ్ టెర్న్, బ్లాక్‌వింగ్డ్ కైట్, బూటెడ్ ఈగిల్, అలెగ్జాండ్రిన్ పారాకీట్, రెడ్ రింగ్డ్ పారాకీట్, స్కార్లెట్ మినివెట్, మలార్డ్, గ్రీన్ బీ ఈటర్, హిమాలయన్ స్విఫ్ట్‌లెట్, పెయింటెడ్ స్టార్క్, ప్లమ్‌హెడెడ్ పారాకీట్, పర్పుల్ హెరాన్, పర్పుల్‌స్వాంప్‌హెన్, రెడ్ క్రెస్టెడ్ పోచడ్ వంటి అరుదైన పక్షులు కూడా మన దేశంలోని వలసపక్షుల విడిది కేంద్రాల్లో ఈ సీజన్‌లో కనిపిస్తాయి. వీటిని ఫొటోలు తీసేందుకు, వీడియోలు తీసేందుకు దేశ విదేశాలకు చెందిన వన్యప్రాణి ఫొటోగ్రాఫర్లు, అరుదైన పక్షుల తీరుతెన్నులను, వాటి అలవాట్లను నిశితంగా అధ్యయనం చేసే విహంగ శాస్త్రవేత్తలు (ఆర్నిథాలజిస్టులు) కూడా ఈ ప్రాంతాలకు వస్తుంటారు.

### అడుగడుగునా ప్రమాదాలే...

వలస పక్షులకు అడుగడుగునా ప్రమాదాలు ఎదురవుతుంటాయి. గుంపులు గుంపులుగా అవి వలస ప్రయాణంలో ఉన్నప్పుడు మార్గమధ్యంలో తలెత్తే తుపానుల వంటి ప్రకృతి వైపరీత్యాలు, వేటగాళ్ల ఉచ్చులు, విద్యుదుత్పాదన కోసం ఎత్తయిన ప్రదేశాల్లో అమర్చే గాలిమరలు, సముద్ర తీరాల్లోని ఆయిల్ రిగ్స్, అలవాటైన ఆవాసాలలో తడినేలల తరుగుదల వంటివి వలసపక్షులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. వేటగాళ్లు వలలు, ఉచ్చులు మాత్రమే కాకుండా, వలసపక్షులు వాలే చెట్ల కొమ్మల మీద జిగురుపూసి, వాటిని కదలకుండా చేసి బంధించే పద్ధతులు కూడా అవలంబిస్తున్నారు. కొన్ని సంపన్న దేశాల్లో అడవిపక్షుల మాంసానికి గిరాకీ ఉండటంతో ఇక్కడ పట్టుకున్న పక్షులను విదేశాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. వాతావరణ మార్పులు ఒకవైపు, వేటగాళ్ల దారుణాలు మరోవైపు వలసపక్షుల మనుగడకు పెనుముప్పు కలిగిస్తున్నాయి. వలసపక్షుల ఆవాసాలలోని పొలాలు, తోటల్లో వాడే పురుగుమందులు, రసాయనాలు కూడా వాటి ప్రాణాలను హరిస్తున్నాయి. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా డీడీటీ వినియోగం విపరీతంగా ఉండేది. డీడీటీ దెబ్బకు కోట్లాదిగా పక్షులు మరణించాయి.

మన దేశంలో 1972లో డీడీటీ వినియోగాన్ని నిషేధించారు. డీడీటీని నిషేధించినా, మరికొన్ని రకాల పురుగుమందుల వినియోగం నేటికీ జరుగుతూనే ఉంది. ఇదిలా ఉంటే, నొప్పినివారణకు వాడే 'డైక్లోఫెనాక్' కూడా పక్షులకు ముప్పుగా మారుతోంది. మనుషులతో పాటు పశు వైద్యంలోనూ 'డైక్లోఫెనాక్' ఇప్పటికీ వాడుతున్నారు. డైక్లోఫెనాక్ ఔషధానికి అలవాటుపడిన జంతువు మరణించాక, వాటి కళేబరాలను తినే రకరకాల రాబందులు, డేగలు, గద్దలు పెద్దసంఖ్యలో మరణిస్తున్నాయి. డైక్లోఫెనాక్ ఎక్కువగా వాడటం వల్ల జంతువులు కిడ్నీలు విఫలమై మరణిస్తున్నాయని, వాటి కళేబరాలు తినడం వల్ల రాబందులు, డేగలు వంటి పెద్ద పక్షులు మరణిస్తున్నాయని ముఖ్యంగా యూరోప్ నుంచి ఆగ్నేయాసియా ప్రాంతానికి వలసపోయే పెద్దపక్షులు దీనివల్ల ఎక్కువగా మరణిస్తున్నాయని యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ (ఈఎంఏ) దాదాపు దశాబ్దం కిందటే వెల్లడించింది.

పట్టణీకరణ పెరగడంతో రాత్రిపగలు తేడా లేకుండా వీథుల్లో వెలిగే విద్యుద్దీపాల వెలుగులు కూడా వలసపక్షులకు ముప్పుగా మారుతున్నాయి. దీపాల కాంతి వల్ల ఈ పక్షులు గందరగోళంలో పడి, తమ ఆవాసాలవైపు వెళ్లలేక, దారీతెన్నూ లేక ఎగురుతూ అలసి సొలసి నేలకు రాలిపోతున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. ఆకాశహర్మ్యాలలో అద్దాల గోడల వెనుక వెలిగే దీపాల ఆకర్షణలో చిక్కుకుని, అద్దాల గోడలను ఢీకొని నేలరాలిపోతున్న ఉదంతాలూ ఉంటున్నాయి.

### వాతావరణ మార్పులతోనూ సవాళ్లు


ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న వాతావరణ మార్పులతోనూ వలసపక్షుల మనుగడకు అడుగడుగునా సవాళ్లు ఎదురవుతున్నాయి. భూతాపం పెరుగుదల వల్ల రుతువుల రాకపోకల్లో తలెత్తే మార్పులను అంచనా వేయలేక వలసపక్షులు మనుగడను సాగించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అంతర్జాతీయ విహంగ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పారిశ్రామిక విప్లవం మొదలైన నాటి నుంచి నేటి వరకు చూసుకుంటే ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతల్లో 1 డిగ్రీ సెల్సియస్ పెరుగుదల నమోదవుతోంది. ఇప్పటికైనా భూతాపాన్ని అదుపుచేసే చర్యలు చేపట్టకుంటే, రానున్న దశాబ్దకాలంలోనే సగటు ఉష్ణోగ్రతల్లో మరో 2 డిగ్రీల సెల్సియస్ పెరుగుదల నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సహా వివిధ అంతర్జాతీయ సంస్థలకు చెందిన పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల వలసపక్షుల ఆహార విహారాల్లోను, పునరుత్పత్తి క్రమంలోనూ మార్పులు వస్తున్నాయని, మార్పులను తట్టుకోలేని కొన్ని పక్షిజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని వారు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికీకరణ, పట్టణీకరణతో పాటు అడవుల నరికివేత కూడా వాతావరణ మార్పులకు దారితీస్తోంది. అడవుల నరికివేత వల్ల వలసపక్షులకు మరో సమస్య కూడా ఎదురవుతోంది. అవి గూళ్లు పెట్టుకోవడానికి అనువైన చెట్లు, చిత్తడి నేలల విస్తీర్ణం తగ్గిపోయి వాటికి అనువైన ఆవాసాలు తగినంతగా దొరకని పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి పరిస్థితుల కారణంగా మనదేశానికి వలస వచ్చే పక్షుల సంఖ్య ఏడాదికేడాది క్రమంగా తగ్గిపోతోందని పర్యావరణవేత్త విజయ్‌కుమార్ బాఘేల్ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ ఆసియన్ ఫ్లైవే (సీఏఎఫ్) మీదుగా మన దేశానికి వచ్చే 279 పక్షిజాతుల్లో 29 పక్షిజాతులు పూర్తిగా ప్రమాదం అంచుల్లో ఉన్నాయని, ఇప్పటికైనా వాటిని కాపాడుకునేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మన దేశానికి వలస వచ్చే మొత్తం 1349 పక్షిజాతుల్లో 146 పక్షిజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని, గడచిన ఐదేళ్ల వ్యవధిలోనే ఈ జాతులకు చెందిన పక్షుల సంఖ్య 80 శాతం మేరకు తగ్గిపోయిందని, అలాగే మరో 319 జాతులకు చెందిన పక్షుల సంఖ్య 50 మేరకు తగ్గిపోయిందని 'ది స్టేట్ ఆఫ్ ఇండియాస్ బర్డ్స్' నివేదిక ఈ ఏడాది ప్రారంభంలోనే వెల్లడించింది. పక్షుల రాకపోకలను, వాటి కదలికలను, తీరుతెన్నులను ఎప్పటికప్పుడు గమనించే విహంగ శాస్త్రవేత్తల పరిశీలనల్లో తేలిన అంశాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ముఖ్యంగా సరస్సులు, ఇతర జలాశయాల వద్ద ఉండే చిత్తడినేలలకు వచ్చే పక్షిజాతుల్లో ఈ తగ్గుదల ఎక్కువగా నమోదవుతున్నట్లు 'ది స్టేట్ ఆఫ్ ఇండియాస్ బర్డ్స్' నివేదిక వెల్లడించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే, వలస పక్షులను కాపాడుకోవలసిన అవసరం ఉందని, వీటి పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్' సహా పలు అంతర్జాతీయ సంస్థలు పిలుపునిస్తున్నాయి.

### సవాళ్లతో కూడుకున్న పని

ప్రభుత్వాలు ఎన్ని అభయారణ్యాలను ఏర్పాటు చేసినా, పక్షుల రక్షణకు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా, వేటగాళ్లు అతిథుల్లా వచ్చే వలసపక్షులనూ విడిచిపెట్టడం లేదు. వేటగాళ్ల ధాటికి ఇప్పటికే సైబీరియన్ క్రేన్ జాతి పూర్తిగా కనుమరుగైంది. వలస పక్షులు విడిది చేసే ప్రాంతాల్లో సమీప జనావాసాలకు చెందిన ప్రజలు కూడా వీటి రక్షణలో పాలు పంచుకుంటేనే వీటి భద్రతకు భరోసా ఉంటుంది. ఏయే జాతుల పక్షులు కచ్చితంగా ఎక్కడెక్కడ విడిది చేస్తున్నాయో గుర్తించడం, అక్కడి పరిసరాల పరిస్థితులు విహంగాలకు సానుకూలంగా ఉండేలా కాపాడుకోవడం సవాళ్లతో కూడుకున్న పని. పక్షుల పరిరక్షణకు ప్రభుత్వాల చర్యలతో పాటు సమీప జనావాసాల్లోని ప్రజలు అవగాహన కలిగి ఉండటం కూడా ముఖ్యం. అర్పిత్ దేవ్‌మురారి, వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్, వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్ టెక్నాలజీ లీడ్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా

### పక్షులలో వలస పక్షులే వేరు...


భూమ్మీద దాదాపు పదకొండువేలకు పైగా పక్షి జాతులు ఉన్నాయి. వాటిలో దాదాపు నాలుగువేల పక్షిజాతులు రుతువుల్లో మార్పులు వచ్చినప్పుడు తమకు అనువైన ప్రదేశాలను వెదుక్కుంటూ వలసలు వెళుతుంటాయి. వీటిలో సుమారు 1800 జాతుల పక్షులు తమ తమ నెలవుల నుంచి అత్యంత సుదూర ప్రాంతాలకు సైతం వలస వెళుతుంటాయి. వీటిలో రోజుకు ఏకబిగిన వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తూ, దాదాపు 20వేల కిలోమీటర్లకు పైగా దూరాలను అధిగమించేవి కూడా ఉంటాయి. వలస పక్షుల జాతుల్లో దాదాపు 683 జాతులకు చెందిన పక్షులు అంతరించిపోయే పరిస్థితుల్లో ఉన్నాయని



'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్' ఇటీవల వెల్లడించింది.

### పక్షుల వలస విశేషాలు

వలస పక్షులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలు ఉన్నాయి. అత్యధిక దూరాన్ని ఏకధాటిగా అతి తక్కువకాలంలో అధిగమించేవి కొన్ని, వేలాది కిలోమీటర్లు ప్రయాణించే గుప్పెడంత పిట్టలు కొన్ని... ఈ పక్షుల వలస విశేషాల్లో అరుదైనవి కొన్ని... అత్యధిక దూరం వలసపోయే పక్షి ఆర్కిటిక్ టెర్న్. ఇది ఏకంగా 12,200 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఎనిమిదిన్నర రోజుల్లోనే అధిగమించి, అలాస్కా నుంచి న్యూజిలాండ్‌కు చేరుకుంటుంది. సరస్సులు, ఇతర జలాశయాలు ఉండే చోటుకు వలసవచ్చే పక్షుల్లో మొదటగా బాతుజాతులకు చెందిన పక్షులు చేరుకుంటాయి. మిగిలిన వలసపక్షుల కంటే ఇవి దాదాపు నెల్లాళ్ల ముందే-అంటే సెప్టెంబర్‌లోనే మన దేశానికి చేరుకుంటాయి. చాలా ఎత్తున ఎగిరే వలసపక్షి బాతుజాతికి చెందిన బార్‌హెడెడ్ గీస్. ఇది సముద్ర మట్టానికి దాదాపు 8.8 కిలోమీటర్ల ఎత్తున ఎగురుతుంది. ఈ జాతికి చెందిన పక్షులు హిమాలయాల నుంచి ప్రయాణం ప్రారంభించి, భారత భూభాగంలోని చిలికా, పులికాట్ తదితర సరస్సుల తీరాలకు చేరుకుంటాయి. అత్యధిక వేగంతో ప్రయాణించే వలసపక్షి గ్రేట్ స్నైప్. ఈ పక్షి గంటకు 96.5 కిలోమీటర్ల వేగంతో దాదాపు 6,500కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. నిర్విరామంగా అత్యధిక దూరం ప్రయాణించే పక్షి బార్ టెయిల్డ్ గాడ్విట్. ఈ పక్షి ఎక్కడా ఆగకుండా 11 వేల కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తుంది.



## ఉదయాన్నే పరగడుపున ఈ ఆహారాలు తింటే

# ఆరోగ్యం పదిలం

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు నిత్యం పోషకాలతో కూడిన హెల్తీ ఫుడ్ తీసుకోవాలి. ఇమ్యూనిటీ పటిష్టంగా ఉంటె దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండగలం. అందుకే ఎప్పుడూ ఆహారపు అలవాట్లు విషయంలో జాగ్రత్తలు వహించాలి. అయితే చాలామంది ఉదయం లేచినవెంటనే ఏది పడిదే అది తింటుంటారు. ఇంకొంతమంది అయితే ఉదయం లేచిన తరువాత చాలా సేపటి వరకూ తినరు. ఈ క్రమంలో రోజూ లేచిన వెంటనే ఏం తినాలి, ఏం తినకూడదనే విషయాలు తెలుసుకోవాలి. అందుకే ఉదయం లేచిన వెంటనే తినదగిన ఆహారల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు మీ దరి చేరవు. మరి అవేమిటంటే.





ప్రతిరోజూ రాత్రి 6 కిస్మిస్ నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తినాలి.

**బాదం:** బాదంలో అధికమొత్తంలో ప్రోటీన్లు, ఫైబర్ వంటి పోషకాలుంటాయి. ఉదయం పరగడుపున వీటిని తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది బరువు తగ్గించేందుకు కూడా సహాయపడుతుంది. నానబెట్టిన బాదం పప్పులను రోజూ తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

**ఎండు ఖర్జూరం:** ఎండు ఖర్జూరంలో పోషకలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వీటిని రాత్రి నీళ్లలో నానబెట్టి ఉదయం లేచినవెంటనే తినడం వల్ల శరీరానికి కావల్సినంత ఐరన్ లభిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడు తుంది. బరువు తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.

**జీడిపప్పు:** జీడిపప్పు తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఇందులో కాపర్, ఫాస్పరస్, జింక్, ఐరన్, మాంగనీస్,



**ఎండు ద్రాక్:** ఎండు ద్రాక్షలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఐరన్, ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు ఉన్నాయి. రోజూ వీటిని తింటే శరీర బలహీనత దూరమవడమే కాక రక్తంలో హిమోగ్లోబిన్ కూడా పెరుగుతుంది. పరగడుపున కిస్మిస్ తినడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది.



సెలీనియంతో పాటు అనేక రకాల విటమిన్లు, ప్రోటీన్స్, యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ మితంగా జీడిపప్పు తీసుకుంటే పోషక లోపం వల్ల వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చు. జీడిపప్పు గుండె జబ్బులను నివారిస్తుంది. రోగ నిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలను దృడంగా ఉంచుతుంది. జీడిపప్పులో ఉండే లుటిన్ కంటిచూపును మెరుగుపరుస్తుంది.





## ఒక్క పండుతో...

# డబుల్ బెనిఫిట్స్



**ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు ఇలా అనేక సమస్యలతో పురుషులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా పెళ్లి తర్వాత వారి జీవనశైలి మునుపటి కంటే బిజీ అయిపోతుంది. అటు వంటి పరిస్థితిలో, వారు ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మంచిది. ముఖ్యంగా పురుషులు ఖర్జూరాలను తినడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ఖర్జూరా పండు లైంగిక సమస్యలను దూరం చేయడంతోపాటు .. సంతానలేమి సమస్య నుంచి బయటపడేలా చేస్తుంది. ఖర్జూరా పండులో కాల్షియం, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ కె, ప్రోటీన్, మాంగనీస్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. పురుషులకు ఖర్జూరం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకోండి..**

**జుట్టు - ముఖానికి మంచిది:** ఖర్జూరంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు చాలా సహాయకరమైన పోషకం. దీనితో పాటు, ఖర్జూరంలో విటమిన్ ఇ ముఖంలో గ్లోను తీసుకువస్తుంది.

**జీవక్రియ - రోగనిరోధక శక్తి:** ఖర్జూరంలో ఉండే పోషకాలు మన శరీరానికి అన్ని విధాలుగా మేలు చేస్తాయి. ఈ పండు తినడం వల్ల మెటబాలిజం మెరుగుపడుతుంది. దీని వల్ల జీర్ణక్రియలో ఎలాంటి ఇబ్బంది ఉండదు.. రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

**బరువు తగ్గుతుంది:** ఖర్జూరం ఫైబర్ గొప్ప మూలంగా పరిగణిస్తారు. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేసి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీని కారణంగా బరువు తగ్గడం క్రమంగా ప్రారంభమవుతుంది.

**దయాబెటిస్‌లో ప్రయోజనకరం:** సహజ చక్కెర ఖర్జూరాలలో పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి ఇది డయాబెటిస్ రోగులకు హాని కలిగించదు. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది.. ఇన్సులిన్ స్రావం కూడా పెరుగుతుంది. ఎముకలు దృఢంగా మారతాయి: ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా శరీరంలో ఎక్కువ నొప్పి ఉన్నవారు ఖర్జూరాన్ని రెగ్యులర్ డైట్‌లో చేర్చుకోవాలి. దీని ద్వారా కొద్ది రోజుల్లో మీ ఎముకలు దృఢంగా మారతాయి.



# బ్లూ టీతో ఎన్నో ప్రయాజనాలు

కెఫిన్ ఫ్రీ: కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీనికి బదులుగా శంఖు పువ్వు టీ తాగొచ్చు. ఈ టీ కెఫిన్ రహితమైనది. కావున దీనితో ఉత్తమ ప్రయోజనం ఉంటుంది. బరువు తగ్గడంలో సహాయం: శంఖు పువ్వులో బరువు తగ్గించే లక్షణాలు ఉన్నాయి. ఈ పువ్వు కొవ్వు పెరుగుదలను నెమ్మదిస్తాయి. ఇది ఫ్యాటీ లివర్ సమస్య నుండి రక్షిస్తుంది. బరువు తగ్గడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.



**డిటాక్సిఫైయింగ్ ఏజెంట్లు:** ఈ టీలో ఫైటోకెమికల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కారణంగా శరీరం నుండి విషాన్ని తొలగించి మంచి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.



వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది: ఈ టీలోని యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. ఇందులో హైడ్రేటింగ్ ఏజెంట్లు యాంటీ ఏజింగ్ సంకేతాలను తగ్గించడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్‌ను పెంచుతాయి. ఇది చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరచడం ద్వారా యాంటీ-గ్లైకేషన్ లక్షణాలను అందిస్తాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది: బ్లూ టీలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు జుట్టు పెరుగుదలను బలపరిచే లక్షణాలను అందిస్తాయి. దీంతో ఉండే ఆంథోసైనిన్ స్కాల్ప్‌కి రక్త ప్రసరణను పెంచి జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది.



**ఇమ్యూనిటీ బూస్టర్:** ఈ బ్లూ టీలో పుష్కలంగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో



పోరాడటానికి సహాయపడుతుంది. ఇది అద్భుతమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ టీ గుండె సమస్యలు, మెటబాలిక్ సింగ్రోమ్, హైపర్ కొలెస్టెరోలేమియా వంటి వ్యాధులతో పోరాడడంలో సహాయపడుతుంది.

**మూడ్ అప్లిఫ్టర్:** ఈ టీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆందోళన, డిప్రెషన్ లక్షణాలను తగ్గించడంలో ఈ టీ ఉపయోగపడుతుంది.

# మీరు స్వీట్లు తింటున్నారా



## అయితే తొందరగా వృద్ధాపం వచ్చే ప్రమాదం ఉంది

**తీపి పదార్థాలంటే చాలా మందికి ఇష్టం. స్వీట్స్ ను చూస్తే నోట్లో వేసుకోకుండా ఆగలేరు. ఒక్కొక్కరు ఒక్కో రకమైన స్వీట్ ను చూస్తే అస్సలు ఉండలేరు. మరికొంతమంది అదేపనిగా స్వీట్స్ తింటూం టారు. అయితే ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని చెబుతున్నారు నిపుణులు. తరుచుగా ఈ స్వీట్స్ తినడం వల్ల ఆరోగ్యంపై చాలా ప్రభావం పడుతుందట. ముఖ్యంగా మధుమేహం (డయాబెటీస్)వచ్చే ప్రమాదం ఉంది. అలాగే చిన్నప్పటి నుంచే స్వీట్స్ మరీ ఎక్కువగా తింటే స్కిన్ పై ముడతలు వస్తాయి. దీంతో చిన్న వయసులోనే పెద్దవారిలా కనిపించే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా చర్మ సౌందర్యం తగ్గిపోతుంది. మొటిమలు కూడా వస్తాయి. మరి తీపి పదార్థాలు ఎక్కువ తింటే చర్మంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.**

**ముడతలు:** స్వీట్లలో ఉండే చక్కెర.. గ్లైకేషన్ అనే ప్రక్రియను బాగా ప్రొత్సహిస్తుంది. దీంతో చర్మంలోని కొల్లైజెన్, ఎలాస్టిన్ ఫైబర్ లతో కలుస్తాయి. దీని వల్ల ముడతలు త్వరగా వస్తాయి. ఇది త్వరగా వృద్ధ్యాప్యం వచ్చేలా చేస్తుంది. కాబట్టి స్వీట్లు ఎక్కువగా తినేవారు దీన్ని గమనించాలి.

**జిడ్డు:** తీపిపదార్థాలు ఎక్కువగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిలో పెరుగుదలకు దారి తీస్తుంది. పెరిగిన ఇన్సులిన్ స్థఆయిలు సెబాషియన్ గ్రంథులను మరింతగా సెబమ్ ఉత్పత్తి చేసేలా ప్రేరేపిస్తాయి. ఈ అదనపు సెబమ్ వల్ల చర్మం జిడ్డుగా తయారవుతుంది. స్వీట్లు ఎక్కువగా తినడం వల్ల శరీరానికి చేకూరే ప్రయోజనం ఏమీ ఉండదు.

**మొటిమలు:** స్వీట్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఇన్ ఫ్లమ్మేషన్ పెరుగుతుంది. ఇది చర్మంపై మొటిమలు వచ్చేలా చేస్తుంది. అంతేకాకుండా అధిక చక్కెర తీసుకోవడం ద్వారా సెబమ్ ఉత్పత్తి పెరిగేలా చేస్తుంది. దీంతో సెబమ్ చర్మ రంధ్రాలను మూసి వేసి.. మొటిమలు వచ్చేందుకు దారి తీస్తుంది. అలాగే ఎక్కువగా చక్కెర పదార్థాలు తినడం ద్వారా డయాబెటీస్ కూడా తొందరగా వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి స్వీట్లు తినేటప్పుడు ఇవన్నీ ఆలోచించండి. ఇక స్వీట్లు పంచదారతో తయారు చేసినవి కాకుండా.. బెల్లంతో చేసే పదార్థాలు తినడం వల్ల ఆనందానికి ఆనందం, ఆరోగ్యానికి ఆరోగ్యం మన సొంతమవుతుంది.





## మోకాళ్ళ నొప్పులకు దివ్యౌషధం

# మునగా

ఇటీవల రోజుల్లో ఎంతో మంది మోకాళ్ళ నొప్పులతో మదన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా కోట్లాది మందిని మోకాళ్ళ నొప్పులు వేధిస్తున్నాయి. మోకాళ్ళ నొప్పుల వల్ల ఎక్కువ సేపు నిలబడాలన్నా.. నడవాలన్నా.. మెట్లు ఎక్కాలన్నా చాలా ఇబ్బందిగా,



బాధాకరంగా ఉంటుంది. ఈ క్రమంలోనే మోకాళ్ళ నొప్పుల నుంచి బయటపడేందుకు ఎన్నెన్నో మందులు వాడుతుంటారు. మీరు ఈ జాబితాలో ఉన్నారా..? అయితే మీకు మునగాకు చాలా గ్రేట్ గా సహాయపడుతుంది. మోకాళ్ళ నొప్పులకు దివ్యౌషధంగా మునగాకుపని చేస్తుంది. ఇప్పుడు చెప్పబోయే విధంగా మునగాకును తీసుకుంటే మందులు కూడా వాడక్కర్లేదు. సహజంగానే మోకాళ్ళ నొప్పులు పరార్ అవుతాయి. అందుకోసం ముందుగా స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకుని రెండు గ్లాసుల వాటర్ పోసుకోవాలి. వాటర్ హీట్ అవ్వగానే అందులో అర కప్పు ఫ్రెష్ మునగాకు వేసుకోవాలి. అలాగే అర అంగుళం పొట్టు తొలగించి దంచిన అల్లం ముక్క మరియు పావు టేబుల్ స్పూన్ పచ్చి పసుపు కొమ్ము( తురుము వేసుకొని పది నుంచి పదిహేను నిమిషాల పాటు మరిగించాలి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి మరిగించిన వాటర్ ను ఫిల్టర్ చేసుకుని గోరువెచ్చగా అయిన తర్వాత సేవించాలి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఈ మునగాకు వాటర్ ను తీసుకుంటే ఎముకలు దృఢంగా మారతాయి. ఎముకల బలహీనత దూరం అవుతుంది. దీంతో మోకాళ్ళ నొప్పులు దెబ్బకు పరార్ అవుతాయి.అలాగే ఈ మునగాకు వాటర్ ను తీసుకోవడం వల్ల దంపతుల్లో లైంగిక సమస్యలు తగ్గుముఖం పడతాయి. సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు.. ఈ మునగాకు వాటర్ ను నిత్యం తాగడం వల్ల బాడీ వెయిట్ కంట్రోల్లో ఉంటుంది. జుట్టు ఒత్తుగా పొడుగ్గా పెరుగుతుంది. మరియు ఒత్తిడి, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు దూరం అవుతాయి. కాబట్టి మోకాళ్ళ నొప్పులు ఉన్నవారు మాత్రమే కాదు ఎవరైనా సరే ఈ మునగాకు వాటర్ ను తీసుకోవచ్చు.

# చందన

## కూల్ డ్రింక్స్ కన్నా గంజి తాగడం మేలు..



అన్నం వండేటప్పుడు కొందరు గంజిని వార్చొద్దు అంటారు. ఎందుకంటే ఇందులో ఉండే పోషకాలు బయటకు వెళ్తాయంటారు. కానీ ఇలా వార్చిన గంజిని తాగడం వల్ల ఎన్నో ఉపయోగా లున్నాయి. నేటి కాలంలో చాలా మంది ప్రెషర్ కుక్కర్లు వాడుతున్నారు. దీంతో బియ్యానికి సరిపోయే విధంగా నీరును వాడుతున్నారు. క్రమంలో గంజి బయటకు రావడం లేదు. కానీ పూర్వ కాలంలో అన్నం వండే సమయంలో గంజిని ప్రత్యేకంగా ఒక పాత్రలో పోసి అందులో కాస్త ఉప్పు వేసుకొని తాగేవారు. ఇలా తాగిన వారు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. మేం ఒకప్పుడు గంజిని మాత్రమే తాగి బతికాం.. అని పెద్దలు చెబుతూ ఉంటారు.. వీరు చెప్పింది నిజమే. గంజిని మాత్రమే తాగడం వల్ల ఎంతో ఎనర్జీ వస్తుంది.ఇంతకీ ఈ గంజిలో ఎటువంటి విటమిన్ ఉంటుంది? ఇది తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి. ఇప్పుడున్న వారు ఆరోగ్యకరమైన ఆహారం కంటే రుచికరమైనదాని కోసం వెతుకుతున్నారు. దీంతో అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. టేస్టీ ఫుడ్ పేరుతో జంక్ ఫుడ్ తినడం వల్ల బరువు పెరుగుతున్నారు. అయితే బరువు పెరగకుండా ఉండాలంటే గంజిని తీసుకోవాలని కొందరు వైద్య నిపుణులు చెబుతున్నారు. మహిళలు రెగ్యులర్ గా గంజి తాగితే రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. బియ్యంతో తీసిన గంజిని మాత్రమే కాకుండా తృణ ధాన్యాలతో తయారు చేసిన జావాలాంటిది తీసుకోవడం మరీ మంచిదని అంటున్నారు. ఇలా తీసుకున్న వారు బరువు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గంజిలో బీ విటమిన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఇది ఫైబర్ ను కలిగి ఉంటుంది. గంజిలో ఉప్పు, నిమ్మరసం వేసుకొని తాగడం వల్ల కడుపు నిండినట్లు అవుతుంది. దీంతో బలమైన ఆహారంగా తయారై ఎముకలు పటిష్టంగా మారుతాయి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గంజి మంచి ఔషధంలా పనిచేస్తుంది. ప్రతి రోజు గంజి తాగడం వల్ల ఎనర్జీగా ఉంటారు. అందు చేత కూల్ డ్రింక్స్‌కు బదులు గంజిని తీసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. గంజి ఎక్కడ దొరుకుతుంది? ఎవరు అమ్ముతారు? అనే ప్రశ్న కొందరికి ఎదురవుతుంది. గంజి కావాలను కునేవారు బియ్యంలో కాస్త నీళ్లు ఎక్కువగా కలపాలి. అన్నం కొంచెం ఉడికిటన్లు అవగానే అందులోనే గంజిని ఒక పాత్రలో తీసుకోవాలి. ఇది టేస్టీగా ఉండకపోవచ్చు. ఇందులో కాస్త ఉప్పుతో పాటు నిమ్మరసం వేయడం వల్ల మంచి టేస్టీగా మారుతుంది. ప్రతీ ఉదయం దీనిని తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి.

## పచ్చి కొబ్బరి తినడం వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..?

కొబ్బరిని కల్పవృక్షం అంటారు. ఎందుకంటే ఈ చెట్టులోని ప్రతి భాగం ఏదో ఒక రకంగా మనకు ఉపయోగపడుతుంది. ఎండు కొబ్బరిని, కొబ్బరి నూనెను ప్రతిరోజూ వివిధ వంటకాలను సిద్ధం చేయడానికి.. చర్మం, జుట్టు సంరక్షణకు ఉపయోగిస్తారు. కొబ్బరి నీళ్లు కూడా ఆరోగ్యానికి ఎంత మంచివో స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. కొబ్బరి నూనె, కొబ్బరి నీళ్లు మాత్రమే కాకుండా పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరిలో ఫైబర్, ఐరన్, ఫాస్పరస్, సెలీనియం, విటమిన్లు సి, విటమిన్ ఇ, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి అనేక ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కాబట్టి ఈ రోజు (సెప్టెంబర్ 02) ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా పోషకాలు పుష్కలంగా ఉండే పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది: రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడే అనేక ఔషధ గుణాలు కొబ్బరిలో ఉన్నాయి. ఇందులో యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి మన శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, అనేక రకాల వ్యాధుల నుంచి కాపాడతాయి. అందువల్ల, పచ్చి కొబ్బరి గుజ్జును రోజూ తినడం వల్ల ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

మలబద్ధకం నుంచి ఉపశమనం: తక్కువ ఫైబర్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మలబద్ధకానికి దారితీస్తుంది. పచ్చి కొబ్బరి మీకు ఈ సమస్య నుండి ఉపశమనం ఇస్తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. పచ్చి కొబ్బరి గుజ్జును రాత్రి పడుకునే ముందు తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి రిలీఫ్ ఉంటుంది.

గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది: పచ్చి కొబ్బరి గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం ఎందుకంటే కొబ్బరిలోని కొవ్వు ఆరోగ్యకరమైన కొవ్వు, ఇది శరీరం సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మెరుగైన నిద్రను ప్రోత్సహిస్తుంది: పడుకునే కొద్దిసేపటి ముందు పచ్చి కొబ్బరిని తినడం వల్ల బాగా నిద్ర పడుతుంది. పచ్చి కొబ్బరిలో మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాలకు ప్రయోజనం చేకూరుస్తుంది మరియు మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుంది.

చర్మానికి కూడా మేలు చేస్తుంది: కొబ్బరిలో ఉండే ఫ్యాటీ కంటెంట్ చర్మానికి పోషణనిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. అలాగే ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చర్మాన్ని మొటిమల వంటి సమస్యల నుంచి కాపాడతాయి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది: పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో చాలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పచ్చి కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

జీర్ణ చికిత్స: పచ్చి కొబ్బరి జీర్ణ సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే గుణాలు ఆహారం వేగంగా జీర్ణం కావడానికి సహకరిస్తాయి.





## కనుబొమ్మలు నల్లగా, మందంగా

# ఉండాలంటే



ముఖ్యంగా చెప్పాలంటే కొంత మందికి కనుబొమ్మలు చాలా లైట్‌గా కనిపిస్తూ ఉంటాయి. చూడడానికి అసలు బాగుండదు. నిజానికి కనుబొమ్మలు ఉన్నా యా లేదా అనేది కూడా క్లియర్‌గా కనిపించదు. కనుబొమ్మలు బాగుంటే మనం ఇంకా అందంగా కనిపిస్తాము. కనుబొమ్మలు ఒత్తుగా మందంగా ఉండా లంటే ఇలా చేయాలి. అమ్మాయిలకు కనుబొమ్మలు నల్లగా మందంగా ఉంటే ఎంతో అందంగా కనిపిస్తారు. మందంగా లేకపోతే చూడడానికి అసలు బాగుండదు. అయితే కనుబొమ్మలు మందం గా నల్లగా మారాలంటే అలోవెరా జెల్ ఉపయోగించాలి అని నిపుణులు చెబుతున్నారు. అలోవెరా జెల్‌ను అప్లై చేసుకో వడం వల్ల కనుబొమ్మలు మందంగా ఉంటాయి. అలోవెరా జెల్‌ని రోజుకి రెండు సార్లు కనుబొమ్మల మీద రాసి రెండు నుంచి మూడు నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల చక్కటి ఫలితాన్ని పొందవచ్చు. కొబ్బరి నూనె కూడా ఇందుకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. కనుబొమ్మలు మందంగా నల్లగా ఉండాలంటే కొబ్బరి నూనె రాసుకోవాలి. కాసేపు కనుబొమ్మలను మసాజ్ చేయడం చేయాలి.. ఇలా చేస్తే తిరిగే ఉండదు. ఒత్తుగా కనుబొమ్మలు కనిపిస్తాయి. ముఖ్యంగా చెప్పాలంటే పచ్చి పాలతో కూడా కనుబొమ్మలను అందంగా మార్చుకోవచ్చు. పచ్చిపాలని కనుబొమ్మల మీద రాసి కొంచెం మసాజ్ చేస్తే సరిపోతుంది.అలాగే రాత్రి సమయంలో నిద్ర పోయే ముందు కూడా మీరు రాసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే ఉల్లిపాయ రసం రాసుకుంటే కూడా కనుబొమ్మలు మందంగా తయారవుతాయి. ఆలివ్ ఆయిల్ ను కనుబొమ్మల మీద రాసుకుంటే కనుబొమ్మలు మందంగా ఎదుగుతాయి. అలాగే మీరు అందంగా కూడా కనిపిస్తారు. ఈ సారి కనుబొమ్మలు మందంగా ఉండాలంటే ఇలా ట్రై చేసి చూడండి. మీ అందన్ని ఇంకాస్త పెంచుకోండి.





# అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా : సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురు చూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళ్తున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.

## ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం



దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘుపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు. కన్నడ సినీరంగంలో పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్. ఇప్పటికే వారు నిర్మిస్తున్న 'సలార్ 2'లో నటిస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా తర్వాత 'హొంబలే' నుంచి వచ్చే మరో రెండు సినిమాల్లో ఆయన నటించేందుకు ఒప్పందం కుదిరింది. ఆ సినిమాలేంటి? దర్శకులెవరు? తదితర అంశాలపై త్వరలోనే క్లారిటీ రానుంది. అయిదు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా, మరో రెండు సినిమాలకు ప్రభాస్ సైన్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# కన్నప్ప నుంచి ప్రభాస్ ఫొటో లీక్



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ ఫొటో లీక్ అయిన విషయం తెలిసిందే. శివుడి భక్తుడిగా ఈ ఫొటోలో ప్రభాస్ కనిపిస్తున్నాడు. అయితే ఈ ఫొటో లీక్ చేసిన వారిపై సీరియస్ అయ్యింది కన్నప్ప టీం. ఎవరు లీక్ చేశారో తెలుసుకునేందుకు పోలీస్ కేసు పెట్టబోతున్నట్లు ప్రెస్ నోట్‌ని విడుదల చేసింది. కన్నప్ప టీమ్ నుంచి అత్యవసర, హృదయపూర్వక విజ్ఞప్తి. ప్రియమైన ప్రభాస్ అభిమానులు మరియు అందరి కథానాయకుల అభిమానులను కోరుతున్నది ఏమనగా కన్నప్ప కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా హృదయాలను, ప్రాణాలను అర్పించాము. రెండు సంవత్సరాల నిబద్ధతతో ఈ ప్రాజెక్ట్ను పూర్తి చేయడానికి మా టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి క్షణంలో కన్నప్ప సినిమా నుంచి ఒక వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ఇమేజ్ అనధికారంగా లీక్ అయినందుకు చాలా బాధ పడుతున్నాము, చింతిస్తున్నాము. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాకుండా, ఈ ప్రాజెక్టపై నిరంతరం కృషి చేస్తున్న 2,000 మందికి పైగా %ఎఖీశ% కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ లీక్ ఎలా జరిగింది అనేది కనుగొనేందుకు మేము పోలీస్ కేసు పెట్టడం జరుగుతోంది. ఈ లీక్ అయిన ఇమేజ్ ఫుటేజ్‌ను ఎవరైనా షేర్ చేస్తూ ఉంటే, ఆ దొంగల్ని పట్టుకోమని అభిమానులందర్నీ మనస్ఫూర్తిగా కోరుతున్నాము. దీనిని షేర్ చేయడం ద్వారా, చట్టపరమైన చర్యలకు గురి కావాల్సి ఉంటుంది. ఈ లీక్ చేసిన వారిని ఎవరైనా కనుగొంటే, వారికి 5,00,000 రూపాయలు బహుమానంగా ఇస్తున్నాం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ట్విట్టర్ అకౌంట్‌కి డైరెక్ట్ మెసేజ్ పంపండి అని ప్రార్థిస్తున్నాము. ప్రేమ మరియు నిబద్ధతతో పుట్టిన ఈ ప్రాజెక్ట్ %×చీజు+=×్‌%ని కాపాడటానికి మీ సహాయాన్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. ఈ సినిమా స్ఫూర్తిని కాపాడటంలో మాతో చేతులు కలపండి. హృదయపూర్వక కృతజ్ఞతలతో, కన్నప్ప టీమ్ అంటూ పోస్ట్ చేసింది.

## జైలర్ దర్శకుడితో ఎన్టీఆర్ మూవీ..?



దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మళ్లీ డాక్టర్నే పెళ్లిచేసుకోనున్న క్రిష్





టాలీవుడ్ దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గమ్యం సినిమాతో టాలీవుడ్‌లో మెగాఫోన్ పట్టిన క్రిష్ ఆ తర్వాత వేదం, కంచె, కొండపోలం, వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అనుష్క శెట్టితో ఘాటి అనే సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో అనుష్క ట్రైబల్ మహిళగా కనిపించబోతుంది. 'వేదం' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడం ప్రేక్షకులలో ఆసక్తిని పెంచుతోంది. అయితే రీసెంట్‌గా ఘాటి సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేసిన క్రిష్ రెండోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను క్రిష్ రెండో వివాహం చేసుకోబోతున్నారట. ఈ నెలలో ఎంగేజ్‌మెంట్ వచ్చే నెలలో పెళ్లి ఉండబోతున్నట్లు సమాచారం. అయితే క్రిష్ మొదట చేసుకున్న అమ్మాయి కూడా డాక్టర్ కావడం విశేషం. రమ్య వెలగతో క్రిష్‌కి 2016లో పెళ్లి అవ్వగా.. వీళ్లిద్దరు వ్యక్తిగత విభేదాలతో విడిపోయినట్లు తెలుస్తుంది. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ రెండో పెళ్లి చేసుకోబోతున్నాడు క్రిష్.

Printed, Published & Owned by **B. Srinivas**, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289, Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S ) Editor: B.Shyamala, **RNI NO. APTEL/2006/18964,** cell : 9100411396, mail: thecrimenews123@gmail.com